
3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

చిన వెంకన్న అంతరాలయం స్వర్ణ కాంతులు మయం..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 20 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 323/ పేజీలు : 8 / వెల : రూ.5/-




# దూసుకొస్తున్న తీవ్ర... అల్పపీడనం

- కోస్తా తీరం వెంబడి కదిలే అవకాశం
- పలు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన
- విశాఖ తీరంలో ఎగసిపడుతున్న అలలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది బుధవారం తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది.

**విశాఖపట్నం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది. తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. గురువారం విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని ..2వ పేజీలో



## నా భర్తను గిఫ్ట్ అడిగితే.. నువ్వే పెద్ద డైమండ్ కదా అనేశారు..

- విద్యార్థులతో నారా భువనేశ్వరి సరదా ముచ్చట్లు
- కుప్పంలో కుట్టు మిషన్లు, తోపుడు బండ్ల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న నారా భువనేశ్వరి

అన్ని రంగాల్లోనూ మహిళలు ముందు వరుసలో ఉంటేనే ఉన్నతికి చేరుకోగలరని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు.

**కుప్పం :** అన్ని రంగాల్లోనూ మహిళలు ముందు వరుసలో ఉంటేనే ఉన్నతికి చేరుకోగలరని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురం, గుడుపల్లె మండలాలతో పాటు కుప్పం మున్సిపాలిటీలో ఆమె పర్యటించారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ..2వ పేజీలో

# మీ జాతకాలు నా దగ్గరున్నాయి

## ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా..మంత్రులు టెక్నాలజీ వాడట్లేదు.. స్పీడ్ పెంచాలి

- కేంద్రనిధులపై శ్రద్ధ పెట్టండి..
- శాసనసభ అంతర్గత డిజైన్లపై కమిటీ..
- రెవెన్యూ సదస్సుల కొనసాగింపు..
- అంబేడ్కర్ కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదు..
- రాజకీయాల్లో విలువలు అవసరం
- మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు



**అమరావతి:** మంత్రుల జాతకాలు తన దగ్గరున్నాయని, వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు సచివాలయానికి, క్యాంప్ కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లోనూ విస్తృతంగా తిరగాలన్నారు. "నేను మీ పనితీరును గమనిస్తూనే ఉంటాను. ప్రతివారం ఆర్టీజీఎస్‌లో రెండు మూడు గంటలు సమీక్షిస్తున్నాను. మీ దగ్గరకు వచ్చిన దస్త్రాలు ఎంత సమయంలో క్లియర్ చేస్తున్నారు? ఎన్ని సమీక్షలు చేస్తున్నారు? డీఆర్సీ సమావేశాలు ఎన్ని ఏర్పాటుచేశారు? ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాకు ఎన్నిసార్లు వెళ్లారు? ఈ వివరాలన్నీ నా దగ్గర ఉన్నాయి. కొందరు దస్త్రాల పరిష్కారంలో జాప్యం చేస్తున్నారు. టెక్నాలజీ వాడటం లేదు. వేగంగా పనిచేయడమే కాకుండా, మీ శాఖల్లో కిందిస్థాయి వరకు దస్త్రాలు వేగంగా క్లియరయ్యేలా చూడాల్సిన బాధ్యత మీదే" అని



గురువారం మంత్రివర్గ సమావేశంలో సీఎం స్పష్టం చేశారు. మంత్రుల్ని ఆరునెలల పనితీరుపై నివేదిక ఇవ్వాలని కోరగా... రామానాయుడు, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ మాత్రమే ఇచ్చారన్నారు. "జిల్లాల్లో ప్రధాన సంఘటనలు జరిగినప్పుడు ఇన్‌ఛార్జి మంత్రులు వెంటనే స్పందించాలి. రాజకీయ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి. డీఆర్సీ సమావేశాల్లో నిర్ణయాల అమలుపై సమీక్షించాలి" అని సీఎం స్పష్టంచేశారు. ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం బాధ్యత తీసుకోవాలని, ఎమ్మెల్యేలకు సమస్యలుంటే అండగా నిలవాలని తెలిపారు. మంత్రుల పనితీరుపై ఐవీఆర్ఎస్ సర్వే చేస్తున్నట్టు సీఎం చెప్పారు. మంత్రులు తమ శాఖల్లో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ చేయడంలోనూ వెనుకబడుతున్నారని, ప్రతి పేషీకి సోషల్‌మీడియా ఉద్యోగుల్ని నియమిస్తే, కొందరు మంత్రులు అక్కర్లేదని పంపేశారని సీఎం పేర్కొన్నారు. వారికి శిక్షణ లేకుండా పంపిస్తే ఉపయోగపడట్లేదని కొందరు మంత్రులు చెప్పారు. మంత్రులు సున్నితమైన అంశాలపై ఆచితూచి స్పందించాలని సీఎం తెలిపారు. గతంలో తాను వ్యవసాయం దండగ అనకపోయినా... అన్నట్టుగా విపక్షాలు దుష్ప్రచారం చేశాయంటూ... మంత్రులు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.


**కేంద్రనిధులపై శ్రద్ధ పెట్టండి..** కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు తెచ్చుకునేందుకు ప్రతి ఎంపీకి కొన్ని శాఖల బాధ్యత అప్పగించామని, మంత్రులు వారితో ..2వ పేజీలో

# 21 అంశాలపై కీలక... నిర్ణయాలు..!

## ఏపీ మంత్రివర్గ సమావేశం..

- మంత్రివర్గ సమావేశంలో 21 అంశాలపై చర్చ జరిగింది
- గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసింది
- రూ.26,804 కోట్ల ప్రతిపాదనలు పంపి రూ.4వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు
- చిన్న రాష్ట్రాలు కూడా రూ.లక్ష కోట్లకు పనులు చేసుకున్నాయి
- గతంలో చేపట్టకుండా నిలిచిపోయిన పనులు పునఃపరిశీలిస్తాం
- ప్రాజెక్టులు తిరిగి చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది

**అమరావతి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 21 అంశాలపై చర్చ జరిగిందని మంత్రి పార్థసారథి తెలిపారు. గత






ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. రూ. 26,804 కోట్ల ప్రతిపాదనలు పంపి రూ. 4వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని వివరించారు. చిన్న రాష్ట్రాలు కూడా రూ.లక్ష కోట్లకు పనులు చేసుకున్నాయన్నారు. గతంలో చేపట్టకుండా నిలిచిపోయిన పనులు పునఃపరిశీలిస్తామన్నారు. పరిశీలన తర్వాత ప్రాజెక్టులు తిరిగి చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మంత్రి వర్గ నిర్ణయాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్ణయం... హడ్కో ద్వారా రూ. 11వేల కోట్ల రుణం తీసుకునేందుకు కేబినెట్ అనుమతి.. జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ ద్వారా రూ. 5వేల కోట్ల రుణానికి ఆమోదం.. 45 పనులకు రూ. 33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏకు అనుమతి.. బుడమేరు, పది జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు ఆమోదం.. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం... పోలవరం ఎడమ కాల్వ రీటెండర్‌కు అనుమతి.. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం.. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్‌టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు... రూ. 1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ల ఏర్పాటు.. రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు ఆమోదం. 1.41 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి.

# సున్నిత అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలి

- మంచి ఉద్దేశంతో మాట్లాడినా.. చెడుగా ప్రచారం చేసేవారుంటారు
- ఇవాళ అంబేడ్కర్ విషయమై దిల్లీలో జరిగిన వ్యవహారం కూడా ఈ తరహాలోనిదే..
- గతంలో వ్యవసాయం దండగ అనుకున్నా.. అన్నట్లు నాపై ప్రచారం చేశారు..
- కాంగ్రెస్ హయాంలో అంబేడ్కర్‌కు తగిన గౌరవం లభించలేదు..
- అంబేడ్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే...
- వీపీ సింగ్ హయాంలో పార్లమెంట్ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేశారు
- అంబేడ్కర్‌కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే దానిపై చర్చించాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** సున్నిత అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. మంచి ఉద్దేశంతో మాట్లాడినా.. చెడుగా ప్రచారం చేసేవారుంటారన్నారు. ఇవాళ అంబేడ్కర్ విషయమై దిల్లీలో జరిగిన వ్యవహారం కూడా ఈ తరహాలోనిదే అని అన్నారు. దిల్లీ పరిణామాలపై మంత్రులతో చర్చించారు. "గతంలో వ్యవసాయం దండగ అనుకున్నా.. అన్నట్లు నాపై ప్రచారం చేశారు. కాంగ్రెస్ హయాంలో అంబేడ్కర్‌కు తగిన గౌరవం లభించలేదు. అంబేడ్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే. వీపీ సింగ్ హయాంలో పార్లమెంట్ ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేశారు. అంబేడ్కర్‌కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే దానిపై



చర్చించాలి" అని మంత్రులకు సూచించారు.

సూర్య

శుక్రవారం 20 డిసెంబర్, 2024

# మీ జాతకాలు నా దగ్గరున్నాయి

**(మొదటిపేజి తరువాయి)** సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. వైకాపా ప్రభుత్వం 93 కేంద్ర పథకాలను నీరుగారిస్తే... వాటిలో 70 వరకు పునరుద్ధరించామని ఆర్థికమంత్రి కేశవ్ తెలిపారు.



**శాసనసభ అంతర్గత డిజైన్లపై కమిటీ..** మూడేళ్లలో రాజధాని పనులు పూర్తిచేస్తామని సీఎం తెలిపారు. శాసనసభ భవనం అంతర్గత డిజైన్లపై సలహాలు ఇచ్చేందుకు స్పీకర్ ఆధ్వర్యంలో మంత్రుల కమిటీని నియమిస్తామని తెలిపారు.

**రెవెన్యూ సదస్సుల కొనసాగింపు..** రెవెన్యూ సదస్సులు సరిగా జరగట్లేదని, రైతులు పనుల్లో ఉండడంతో ఆశించిన ఫలితాలు రావట్లేదని కొందరు మంత్రులు అన్నారు. గడువు పెంచాలని కోరగా సీఎం అంగీకరించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ టెక్నాలజీ వినియోగించడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. సదస్సులతో ఫలితాలు కావాలని స్పష్టంచేశారు. మంత్రిని, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియాను త్వరలోనే పిలిచి సమీక్షిస్తానని, సిద్ధంగా ఉండాలని తెలిపారు.

**అంబేద్కర్ కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదు..** మంత్రివర్గ సమావేశం ఎజెండా ముగిశాక పార్లమెంటులో పరిణామాలపై చర్చ జరిగింది. అంతకుముందే కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అక్కడి ఘటనల్ని ఫోన్‌లో లోకేశ్‌కు వివరించారు. చంద్రబాబు మాట్లాడుతూ... చరిత్రలో జరిగిన పరిణామాలపై అవగాహన కోసం చర్చించుకోవాలన్నారు. అంబేద్కర్‌కు ఎప్పుడు గుర్తింపు వచ్చింది? ఆయన ఏ ప్రభుత్వ హయాంలో ఓడిపోయారనే అంశాలు ప్రస్తావించారు. అంబేద్కర్ కోసం కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని, పార్లమెంటులో ఆయన విగ్రహం, చిత్రపటం వీపీ సింగ్ హయాంలో ఏర్పాటుచేశారని తెలిపారు.

**విలువలతో కూడిన రాజకీయాలు...** మేయర్లు, పురపాలక సంఘాల ఛైర్మన్లపై అవిశ్వాస తీర్మానం గడువును కుదించే ప్రతిపాదనను క్యాబినెట్ పక్కనపెట్టింది. ఇప్పటికిప్పుడు అవిశ్వాస తీర్మానాలు అక్కర్లేదని, రాజకీయాల్లో విలువలు అవసరమని, కక్షసాధింపు నిర్ణయాలు సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మంత్రి మనోహర్ స్పందిస్తూ... ఇప్పుడు అవిశ్వాస తీర్మానాలు పెడితే పరిపాలనపై దృష్టి తగ్గుతుందన్నారు.

## దూసుకొస్తున్న తీవ్ర అల్పపీడనం

**(మొదటిపేజి తరువాయి)**

వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. రాష్ట్రంలో తిరుపతి, బాపట్ల, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో బుధవారం తెలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. వాతావరణ పరిస్థితుల మేరకు నవంబరు, డిసెంబరులో ఏర్పడే అల్పపీడనాలు తమిళనాడు సమీపంలో తీరం దాటతాయని వాతావరణ నిపుణులు ఆచార్య భానుకుమార్ పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో తీరం దాటాల్సిన అల్పపీడనాలు తమిళనాడులో, తమిళనాడులో తీరం దాటాల్సిన అల్పపీడనాలు మన రాష్ట్రంలో దాటుతున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరున అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఐరోపాకు చెందిన మోడల్ సూచిస్తోంది.

## నా భర్తను గిఫ్ట్ అడిగితే.. నువ్వే పెద్ద డైమండ్ కదా అనేశారు..

విద్యార్థులు, నలగాంపల్లెలో మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు సరదాగా అడిగిన పలు ప్రశ్నలకు ఆమె అంతే హృద్యంగా సమాధానాలిచ్చారు. 'చంద్రబాబు నుంచి ఎప్పుడైనా కానుక అందుకున్నారా?' అని ఓ విద్యార్థి అడగ్గా.. లేదని చెబుతూ 'నా స్నేహితురాలికి ఆమె భర్త పుట్టినరోజు కానుకగా డైమండ్ రింగ్ కొని ఇచ్చారు.. నా పుట్టినరోజుకు బహుమతిగా ఏదైనా కొని ఇవ్వొచ్చు కదా.. అని చంద్రబాబును అడిగితే.. నువ్వే పెద్ద డైమండ్ అని.. నీకెందుకు డైమండ్ అనేశారు' అని భువనేశ్వరి తెలిపారు. బాలకృష్ణ చిత్రాల్లో ఏది ఇష్టమని మరో విద్యార్థి అడగ్గా.. 'నరసింహనాయుడు, సమరసింహారెడ్డి, అఖండ ఇష్టం' అని చెప్పారు. బాలయ్య డైలాగ్ ఒకటి చెప్పమని ఇంకో విద్యార్థి కోరగా.. 'ఒకవైపే చూడు.. ఇంకోవైపు చూడకు..' అని అంటూనే.. 'ప్రతి ఒక్కరూ లక్ష్య సాధనకు ముందుచూపుతో సాగాలని దాని అర్థం' అని చమత్కరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి కుటుంబ బంధాలను దూరం చేసుకోవద్దని, డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితబోధ చేశారు. 'నేను చదువుకుంటూ ఉండగానే.. 19 ఏళ్లకే పెళ్లి చేశారు. భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలను అప్పగించగా.. సవాల్‌గా తీసుకొని సంస్థను ముందుకు తీసుకెళ్లా' అని భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పంలోని ఎన్టీఆర్ ట్రస్టు నైపుణ్యాభివృద్ధి కేంద్రంలోని ఉత్పత్తులను పరిశీలించారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చిరువ్యాపారులకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులను పరిశీలించారు. మండలి విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, ట్రస్టు సీఈవో రాజేంద్రకుమార్, నాయకులు డాక్టర్ బీఆర్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### తిరుమల భక్తులకు గుడ్ న్యూస్.. ఆర్జిత సేవా టికెట్లు విడుదల

సేవా టిక్కెట్లు పొందినవారు.. డిసెంబరు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు డబ్బు చెల్లిస్తే.. లక్కీడిప్ లో టికెట్లు మంజూరవుతాయి. టీటీడీ అధికారిక వెబ్ సైట్ ద్వారానే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ కోరింది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను డిసెంబరు 21 ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన మార్చి నెల కోటాను డిసెంబరు 21న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది టీటీడీ. మార్చి నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను డిసెంబరు 23 ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

## మనల్ని ఎవడ్రా ఆపేది..

### వరల్డ్‌లోనే పవన్ కళ్యాణ్ సెకండ్ ప్లేస్..

**2024లో పవన్ కళ్యాణ్ సృష్టించిన సంచలనం అంతా.. ఇంతా కాదు. ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారాన్నే రేపారు పవన్. ఎన్నికల సమయంలో ఆయన ప్రచారాలు, సభలు, మాటలు అబ్బో.. అప్పుడు ఎక్కడ చూసినా పవన్ కళ్యాణ్ మాత్రమే కనిపించారు. ఇక ఎన్నికల్లో విజయం సాధించింది ఏపీ డిప్యూటీ సీఎం గా పదవీబాధ్యతలు స్వీకరించారు పవన్ కళ్యాణ్.**



2024 ముగింపుకు వచ్చేసింది. మరికొద్ది రోజుల్లో 2024కు గుడ్ బై చెప్పేసి 2025కు వెల్కమ్ చెప్పబోతున్నాం. కాగా ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా అనేక ముఖ్యమైన సంఘటనలు జరిగాయి. అలాగే సినిమా ఇండస్ట్రీలో కూడా ఎన్నో వింతలు, విశేషాలు జరిగాయి. కొత్త తారలు పుట్టుకొచ్చారు. కొంతమంది విడాకులు తీసుకున్నారు. మరికొంతమంది పెళ్లి చేసుకున్నారు. అలాగే ఇంకొంతమంది అరెస్ట్ అయ్యి జైలుకు కూడా వెళ్లారు. ఇలా చాలా చిత్రాలు జరిగాయి. కాగా ఇప్పుడు ఈ ఏడాది ఎక్కువ మంది సెర్చ్ చేసిన నటులు, నటీమణుల జాబితాను గూగుల్ విడుదల చేసింది. విశేషమేమిటంటే.. ఈ ఏడాది ప్రపంచంలో అత్యధికంగా సెర్చ్ చేసిన నటుల జాబితాలో హీరో టాలీవుడ్ టాప్ 2లో ఉన్నారు. ఆయనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. గూగుల్ విడుదల చేసిన జాబితాలో ఈ ఏడాది ఎక్కువ మంది సర్చ్ చేసిన నటుల్లో పవన్ రెండో స్థానంలో నిలిచారు. హాలీవుడ్ నటుడు కేట్ విలియమ్స్ ప్రపంచంలో అత్యధికంగా సర్చ్ చేసిన నటులలో నంబర్ వన్ గా ఉన్నాడు. ఇక రెండో స్థానంలో నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నారు. విశేషమేమిటంటే 2024లో పవన్ కళ్యాణ్ నటించిన ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. అయినప్పటికీ, ఆయన పాపులారిటీ తగ్గలేదు అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. దీనికి కారణం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే. జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్ ఈసారి ఆంధ్రా అసెంబ్లీ ఎన్నికల్లో జోరుగా ప్రచారం చేశారు. ఎన్నికల వరకు రోజూ వార్తల్లో నిలిచారు పవన్ కళ్యాణ్.. ఎన్నికల ఫలితాల తర్వాత గెలిచి ఆంధ్రప్రదేశ్ డీసీఎం అయ్యి మళ్లీ వార్తల్లో నిలిచారు. దాంతో చాలా మంది గూగుల్‌లో పవన్ కళ్యాణ్ గురించి రెగ్యులర్‌గా సెర్చ్ చేశారు, ఇప్పుడు ఆ లిస్ట్‌లో పవన్ కళ్యాణ్ రెండవ స్థానంలో ఉన్నారు. గ్లోబల్ లిస్ట్‌లో మరో ఇద్దరు భారతీయ నటీమణులు ఉన్నారు. ఈ జాబితాలో నటి హీనా ఖాన్ పేరు ఐదో స్థానంలో ఉంది. హినా ఖాన్ బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. దాంతో ఆమె ఇటీవల వార్తల్లో నిలిచారు. దస్వీ', 'ఎయిర్‌లిఫ్ట్' సహా పలు సినిమాల్లో నటించిన నిమ్రత్ కౌర్ కూడా అత్యధికంగా సెర్చ్ చేసిన జాబితాలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకుంటున్నారని, ఈ విడాకులకు నిమ్రత్ కౌర్ కారణమని పుకార్లు వచ్చాయి.

### దమ్ముంటే.. చర్చ పెట్టండి, సమాధానం చెప్పడానికి సిద్ధం..

**సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్!**

ఏడాది కాలంగా అగ్నిగుండాన్ని తలపిస్తున్న తెలంగాణ రాజకీయాల్లో.. తాజాగా మరో సంచలనం నమోదైంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదుకావడం దుమారం రేపుతోంది. ఫార్ములా ఈ–కార్ రేస్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏసీబీ.. ఆయనను ఏవన్‌గా నిర్ధారించింది. ఈ అంశంపై పాలక ప్రతిపక్షాలు ఎవరివాదన వారిదే అన్నట్టుగా ... పరస్పరం విమర్శలు గుప్పించుకుంటున్నాయి. కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌పై కేసు నమోదు కావడం%ొ% తెలంగాణ రాజకీయాల్లో మంటలు పుట్టిస్తోంది. ఈ అంశంపై పాలక ప్రతిపక్షాలు ఎవరివాదన వారిదే అన్నట్టుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు క్లారిటీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాలకు హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే హైదరాబాద్‌లో ఫార్ములా–ఈ కార్ రేస్ నిర్వహించామని కేటీఆర్ వెల్లడించారు. ఫార్ములా–ఈ కారు రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై తప్పుడు కేసు నమోదు చేసినట్లు ఆరోపించారు.

## స్మశానంలో పసిబిడ్డ ఏడుపు శబ్దాలు.. దగ్గరకు వెళ్లి చూడగా..

**ఏ కన్నతల్లి బిడ్డో తెలియదు..అనాథగా పడి ఉన్నాడు. తల్లి పొత్తిళ్ళ నుంచి బయటకు వచ్చి.. ఈ లోకాన్ని అప్పుడే చూస్తున్నాడు. కొత్తగూడెంలో హృదయ విదారకర ఘటన చోటు చేసుకుంది. అసలు ఇంతకీ ఏం జరిగింది.? ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందామా..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యూ గొల్లగూడెం స్మశాన వాటిక దగ్గరకు వెళ్ళి చూడగా పసి బాబు ఏడుపులు వినిపించాయి. స్మశానంలో పడి ఉన్న నవజాత మగ శిశువు ఏడుస్తూ కనిపించాడు. రెండు రోజుల క్రితం పుట్టిన నవజాత మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ వదిలి వెళ్లారు. అమ్మ కోసం, పాల కోసం గుక్కపట్టి ఏడుస్తూ ఉంటే స్థానికులు గుర్తించారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కొత్తగూడెం స్త్రీ మాత శిశు ఆసుపత్రికి తరలించారు త్రీ టౌన్ పోలీసులు. నవజాతి శిశువు ఎవరన్నది వివరాలు సేకరిస్తున్నారు కొత్తగూడెం పోలీసులు. అనంతరం పోలీస్ పర్యవేక్షణలో మాతా శిశు కేంద్రానికి తరలించి అక్కడ శిశువును పరీక్షించారు. ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. ప్రస్తుతం వారి పర్యవేక్షణలో ఆరోగ్యంగానే ఉంది. ఇటీవల శిశువులను వదిలి పెడుతున్న ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఆ తల్లికి ఏ కష్టం వచ్చింది. అసలు ఎందుకు కనాలి. ఇలా ఎందుకు అనాథలా పసి పిల్లాడిని పడేయాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పసి హృదయానికి అమ్మ కోసం, అమ్మ



స్పర్శ కోసం ఎన్ని గంటలు నుంచో ఏడ్చి.. ఏడ్చి.. కన్నీళ్లు ఇంకిపోయాయి. కడుపులో ఏమి లేక బిక్క మొహం వేసి.. నన్ను ఎవరు తీసుకువెళతారు.. ఎవరు లాలిస్తారో అన్నట్లు ఎండలో మగ్గిపోతూ అలాగే పడుకున్నాడు. తనకే నడక, మాటలు వచ్చి ఉంటే.. ఇంత కష్టం ఉండేది కాదేమో.. ఆ కన్న తల్లి ఎందుకు ఆలోచించలేదా.?

## చిన వెంకన్న అంతరాలయం

# స్వర్ణ కాంతులు మయం..

**పరవశించిపోతున్న భక్తులు..ఎంత బంగారమో**

**ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన్న వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు.. స్వర్ణ కాంతులతో దగదగా మంటూ మెరిసిపోతూ అంతరాలయంలో ఉన్న స్వామివారిని చూడడానికి రెండు కళ్ళు చాలటం లేదని భక్తులు చెబుతున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించి తమ మొక్కుబడులు తీర్చుకుంటున్నారు.**

ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయం స్వర్ణ శోభితమై అలరాడుతుంది. బంగారు వాకిలిలోంచి స్వామివారిని దర్శించుకున్న భక్తులు మంత్ర ముగ్ధులవుతున్నారు. ఇటీవల చిన్న వెంకన్న అంతరాలయ గోడలకు బంగారు తాపడాన్ని చేయించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయం స్వర్ణ శోభితమై అలరాడుతుంది. బంగారు వాకిలిలోంచి స్వామివారిని దర్శించుకున్న భక్తులు మంత్ర ముగ్ధులవు



తున్నారు. ఇటీవల చిన్న వెంకన్న అంతరాలయ గోడలకు బంగారు తాపడాన్ని చేయించారు. దాంతో స్వామివారి గర్భాలయం సువర్ణ కాంతులతో దగదగా మెరిసిపోతుంది. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన దీపక్ నెక్జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.1.64 కోట్ల ఖర్చుతో బంగారు తాపడాన్ని చేయించారు. ఆ బంగారు తాపడాన్ని ఇటీవల చిన్న వెంకన్న గర్భాలయంలో గోడలకు అలంకరించారు. దాంతో స్వామివారి గర్భాలయం స్వర్ణ శోభితమయింది. దాంతో స్వామివారి గర్భాలయం సువర్ణ కాంతులతో దగదగా మెరిసిపోతుంది. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన దీపక్ నెక్జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.1.64 కోట్ల ఖర్చుతో బంగారు తాపడాన్ని చేయించారు. ఆ బంగారు తాపడాన్ని ఇటీవల చిన్న వెంకన్న గర్భాలయంలో గోడలకు అలంకరించారు. దాంతో స్వామివారి గర్భాలయం స్వర్ణ శోభితమయింది. దీపక్ నెక్సెన్ కంపెనీ ఎండి అడుసుమిల్లి వెంకట సుబ్రమణ్యం, కంపెనీకి సంబంధించిన మిగతా భాగస్వామ్యులు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు స్వామివారికి బంగారు తాపడాన్ని విరాళంగా అందించారు. దీపక్ నెక్సెన్ కంపెనీ ఎండి అడుసుమిల్లి వెంకట సుబ్రమణ్యం, కంపెనీకి సంబంధించిన మిగతా భాగస్వామ్యులు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు స్వామివారికి బంగారు తాపడాన్ని విరాళంగా అందించారు. దీన్ని ఆలయ ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఈ ఏడాది అక్టోబర్ 4న ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, దాతలు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. దాతల సహకారంతో గతంలోనే ఆలయ ప్రధాన ముఖద్వారానికి తలుపులకు సైతం బంగారు తాపడాన్ని చేయించారు. దీన్ని ఆలయ ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఈ ఏడాది అక్టోబర్ 4న ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, దాతలు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. దాతల సహకారంతో గతంలోనే ఆలయ ప్రధాన ముఖద్వారానికి తలుపులకు సైతం బంగారు తాపడాన్ని చేయించారు. జిల్లా రైస్మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2021లో రూ. 98.31 లక్షల వ్యయంతో 264 గ్రాముల 647 మిల్లి గ్రాముల బంగారం, 147 కేజీల 641 గ్రాముల 700 మిల్లీ గ్రాముల రాగి రేకులతో ఆలయ ప్రధాన ముఖద్వారానికి, తలుపులకు, అంతరాలయ ద్వారానికి బంగారు తాపడం చేయించారు. వాటిని అప్పటి రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. జిల్లా రైస్మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2021లో రూ. 98.31 లక్షల వ్యయంతో 264 గ్రాముల 647 మిల్లి గ్రాముల బంగారం, 147 కేజీల 641 గ్రాముల 700 మిల్లీ గ్రాముల రాగి రేకులతో ఆలయ ప్రధాన ముఖద్వారానికి, తలుపులకు, అంతరాలయ ద్వారానికి బంగారు తాపడం చేయించారు. వాటిని అప్పటి రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. ఈ క్రమంలోనే త్వరలో గర్భాలయంలో స్తంభాలకు దాతల సహకారంతో బంగారు పూత చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంతరాలయం ముందు పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లు ఎదురుగా ఉన్న స్తంభాలకు ఇదే తరహాలో బంగారు తాపడాన్ని చేయించాలని, త్వరలో ఒక దాత సహాయంతో పనులు ప్రారంభించనున్నట్లు ఆలయ సిబ్బంది అంటున్నారు. ఈ క్రమంలోనే త్వరలో గర్భాలయంలో స్తంభాలకు దాతల సహకారంతో బంగారు పూత చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంతరాలయం ముందు పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లు ఎదురుగా ఉన్న స్తంభాలకు ఇదే తరహాలో బంగారు తాపడాన్ని చేయించాలని, త్వరలో ఒక దాత సహాయంతో పనులు ప్రారంభించనున్నట్లు ఆలయ సిబ్బంది అంటున్నారు. అదేవిధంగా విమాన గోపుర స్వర్ణమయ పథకం ద్వారా భక్తుల నుంచి దేవస్థానం విరాళాలను సేకరిస్తోంది. త్వరలో చిన్న వెంకన్న ఆలయ విమాన గోపురం సైతం స్వర్ణమయం కానుంది. ఆ కార్యక్రమాలు కూడా పూర్తి అయితే వెంకన్న ఆలయాన్ని చూడడానికి రెండు కళ్ళు చాలవని భక్తులు చెబుతున్నారు.

## సీతారామాంజనేయులును ఎందుకు అరెస్ట్ చేయలేదు?

**అందుబాటులో ఉన్నారా? లేక పారిపోయారా?**

**జెత్వానీ కేసులో సీఐడీని సూటిగా ప్రశ్నించిన హైకోర్టు**

**బెయిలు పిటిషన్ కూడా దాఖలు చేయలేదని వెల్లడి**

**అమరావతి:** ముంబయి సినీనటి కాదంబరీ జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదుపై నమోదు చేసిన కేసులో 2వ నిందితుడిగా ఉన్న అప్పటి నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులును ఇప్పటివరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని సీఐడీని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. ఆయన ముందస్తు బెయిలు పిటిషన్ కూడా దాఖలు చేయలేదని గుర్తుచేసింది. సస్పెన్షన్ ఉత్తర్వుల్లో అందుబాటులో ఉండాలని ప్రభుత్వం పేర్కొని ఉంటుందని, మరి ఆయన అందుబాటులో ఉన్నారా? లేక పారిపోయారా? అని ఆరా తీసింది. ఈ వ్యవహారంపై వివరాలు సమర్పించాలని స్పష్టం చేసింది. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు ఏజీ బదులిస్తూ.. అరెస్ట్ వ్యవహారం దర్యాప్తు అధికారి (ఐఓ) విచక్షణాధికారమని చెప్పారు. వాస్తవాలను రాబట్టేందుకు అవసరం అనుకుంటే అరెస్ట్ చేస్తారని చెప్పారు. నిందితులను వరుస క్రమంలో అరెస్ట్ చేయాల్సిన అవసరం ఐవోకు లేదన్నారు. పిటిషనర్లకు ముందస్తు బెయిలు ఇస్తే దర్యాప్తునకు విఘాతం కలుగుతుందని తెలిపారు. జెత్వానీపై కేసు నమోదు అరెస్ట్ వెనుక కుట్ర కోణాన్ని వెలికితీసేందుకు నిందితుల కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరం అన్నారు. ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయాలని కోరారు. గురువారం విచారణలో ఇరువైపు వాదనలు ముగియడంతో జనవరి 7న బెయిలు పిటిషన్లపై నిర్ణయాన్ని వెల్లడిస్తామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ప్రకటించారు. జెత్వానీ కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపీఎస్‌లు కాంతిరాణా తాతా, విశాల్ గున్నీ, విజయవాడ వెస్ట్ జోన్ అప్పటి ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం అప్పటి సీఐ/ఐఓ ఎం.సత్యనారాయణ, న్యాయవాది వెంకటేశ్వర్లు హైకోర్టులో ఇప్పటికే పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. మానవత్వం లేకుండా వ్యవహరించారు: గురువారం జరిగిన విచారణలో జెత్వానీ తరఫున న్యాయవాదులు వాసిరెడ్డి ప్రభునాథ్, నర్రా శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. ఓ పారిశ్రామికవేత్తపై జెత్వానీ పెట్టిన అత్యాచారం కేసులో ముంబయి పోలీసులకు సాక్ష్యాలు అందజేయకుండా అడ్డుకునేందుకు ఇక్కడి పోలీసులు ఆఘమేఘాలపై ముంబయి వెళ్లి అరెస్ట్ చేశారన్నారు. జెత్వానీ విషయంలో ఐపీఎస్ అధికారులు మానవత్వం లేకుండా వ్యవహరించారని ఆరోపించారు. ఆమెను వేధించడం వెనుక అప్పటి రాష్ట్రప్రభుత్వం, గత సీఎంవో కార్యాలయం, ఐపీఎస్ అధికారుల పాత్ర ఉందన్నారు. ఈ కేసులో ఏడుగురు నిందితులుండగా అప్పటి నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులు బెయిలు పిటిషన్ కూడా వేయలేదన్నారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ చట్ట ప్రకారం విధులను నిర్వహిస్తే నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇప్పటికే సాక్ష్యాధారాలను సేకరించారని, కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరం ఉండదన్నారు. దర్యాప్తును సీఐడీకి అప్పగించే అధికారం డీజీపీకి లేదని వాదించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముంబయి పోలీసులతో సమన్వయం చేసుకోవడం కోసం గున్నీ అక్కడికి వెళ్లారని తెలిపారు. ఐపీఎస్ అధికారులు న్యాయసలహా తీసుకునే విషయమై చర్చించేందుకు పిలిస్తే న్యాయవాది వెంకటేశ్వర్లు పోలీసు కమిషనర్ కార్యాలయానికి వెళ్లారన్నారు.

# ముక్త్యాలలో రెవెన్యూ సదస్సు

**జగ్గయ్యపేట డిసెంబర్19 సూర్య న్యూస్ :** మండలంలోని ముక్త్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రెవెన్యూ సదస్సు ను నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సు లో



ఇన్చార్జ్ తహశీల్దార్ పి మనోహర్ పాల్గొన్నారు. న మ న్యలున్నవారు యంఆర్ఒ కు వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముక్త్యాల సర్పంచ్ షేక్ అస్మతోన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మండల సర్వేయర్ అనూష్ బాబు,విఆర్ఒ చంద్రశేఖర్, కోటిలింగాల హరి హర మహా క్షేత్రం కార్యనిర్వహణాధికారి హరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఖాళీ అవుతుంది :టీడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



**కడప డిసెంబర్ 19 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనను ఐదు సంవత్సరాలు భరించలేక, ప్రజలు బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వానికి, మద్దతు తెలిపి భారీగా గెలిపించారు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కడపలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే వైసిపి ఖాళీ అవుతుందని, జ్యోతిషం పలికారు, ప్రజాహితం కోరే నాయకులందరినీ కూడా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నాము అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

### ఆరు జంటలకుజ్యోతుల నెహ్రూ ఫౌండేషన్

## 120,000 రూపాయలు పెళ్లి కానుక అందజేత

**పేదింటి ఆడబిడ్డలు నా కుటుంబం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో డిసెంబర్ 19 సూర్య న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్120,000 రూపాయలు పెళ్ళికానుక అందించిన కాకినాడ జిల్లా తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా అందిస్తామని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని నవీన్ తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి నేను ఇచ్చిన హామీ మేరకు ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. జగ్గంపేట మండలం జే కొత్తూరు చెందిన బి చిన్నారి, మన్యం వారి పాలెం గ్రామానికి చెందిన జి దుర్గాభవాని, కిర్లంపూడి మండలం వీరవరం గ్రామానికి చెందిన ఎం సంధ్యాదేవి, గోనేడ గ్రామానికి చెందిన ఎస్ అరుణ, గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామానికి చెందిన కె రోజా రాణి, గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కే మాధవి లకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కులను అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, నీలం శ్రీను, అడబాల భాస్కరరావు, బుర్రి సత్తిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, నకిరెడ్డి సూర్యవతి, పోట్రూ కృష్ణ, పోట్రూరాముడు, బొడ్డు బుజ్జి, మురా సత్తిబాబు, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

### కలక్టర్ ఛాంబర్ లో వాయు కాలుష్యము పై జాతీయ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం

## కాలుష్య నియంత్రణ :కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 18సూర్య న్యూస్:** కలక్టర్ ఛాంబర్ లో వాయు కాలుష్యము పై "జాతీయ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం " కాలుష్య నియంత్రణ మండలి, ఆర్



ఎమ్ సీ, రవాణా, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో కార్యాచరణ ప్రణాళిక పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వాయు కాలుష్యము ను సమర్థవంతంగా నివారించడంలో ఉత్తమమైన పద్ధతులను అమలు చేయాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి అధ్వర్యంలో అందజేసే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆచరణలో పెట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. వాయు కాలుష్యము తెలుసుకునేందుకు చేపడుతున్న చర్యలు పై కలెక్టరు వివరాలు తెలుసుకున్నారు. జైపూర్, న్యూ ఢిల్లీ తదితర నగరాలలో వాతావరణ కాలుష్యనియంత్రణ కు అమలు చేస్తున్న తీరు పై చర్చించడం జరిగింది. వాహనాల నుంచి కాలుష్యం వలన, వ్యర్థ పదార్థాలు సంప్రదాయ పద్ధతుల్లో కాకుండా కాల్చి వెయ్యడం, ముఖ్యంగా నిరుపయోగం గా ఉన్న వ్యవసాయ వ్యర్థాలను కాల్చి వెయ్యడం వలన వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉంటుందన్నారు. అదే సమయంలో వ్యవసాయ వ్యర్థాలు కాల్చడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే అవకాశం ఉందన్నారు. ఇథనాయిల్, తదితర పరిశ్రమలకు వ్యవసాయ వ్యర్థాలు సరఫరా విధానం పై అధ్యయనం చెయ్యాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల పరిధిలో వస్తున్న చెత్త నుంచి ఆదాయం సృష్టించి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. ఇందు కోసం కేంద్రం ద్వారా వస్తున్న నిధులను ఇతర శాఖల కు బదలాయింపు ప్రక్రియ, వాయు కాలుష్యము నివారణా మార్గాలు కోసం కెపాసిటీ బిల్డింగ్" సంస్థాగత నిర్మాణం " కొరకు అనుబంధ శాఖల సమన్వయంతో మాత్రమే సాధ్యం అవుతుందని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. కాలుష్యనియంత్రణ అధికారులు వివరాలు తెలియ చేస్తూ, వాయు కాలుష్యము కార్బన్ ఉద్గాతాలు పరిణామం ప్రతి ఏటా కనీసం రెండు శాతం తగ్గాలని, అందుకు అనుగుణంగా కేంద్రం ఇచ్చే గ్రాంటు పెంచే అవకాశం ఉందన్నారు. నగరంలో ఎయిర్ క్వాలిటీ కంట్రోల్ 46 శాతం ఉందని అధికారులు తెలిపారు. 0 నుంచి 50 శాతం వరకు ఉండవచ్చు అని మార్గదర్శకాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నాలుగు అంశాల ఆధారంగా నిధుల కేటాయింపు ఉంటుందని, ఎండ్ టూ ఎండ్ రోడ్స్ నిర్వహణ, బ్లాక్ వోల్స్, గ్రీనరీ, విద్యుత్ వాహనాలు వాడకం , ఘన వ్యర్థాల నిర్వహణను మార్చడం వంటి నిర్వహణా సామర్థ్యం పై ఆధారపడి ఉంటుందన్నారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాలకు కేటాయింపు ఉందని, 2025-26 నుంచి గ్రామీణ ప్రాంతాలలో కేటాయింపులు జరగనున్నట్లు తెలిపారు. వ్యవసాయ వ్యర్థాల తో పాటు, మైన్స్ రంగం నుంచి వొచ్చే వాయు కాలుష్యము పై కూడా అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ ఎమ్. శంకర రావు, కేంద్ర ప్రభుత్వ కాలుష్య నివారణ సలహాదారు ఏ. కోమలి, ఆర్.ఎమ్.సి ఎస్ఈ జి. పాండురంగారావు , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా పరిశ్రమల సహయ సంచాలకులు ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

### ఎరువు ,పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

# మండల వ్యవసాయ అధికారి







**సి.బెలగల్ డిసెంబర్ 19 సూర్య న్యూస్** మండలంలోని లోకల్ లో ఉన్న ఎరువు పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. మండలంలోని వివిధ గ్రామాలల్లోని పురుగుమందుల దుకాణాలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించి,భౌతికంగా ఉన్న స్టాక్స్ని పరిశీలించడం జరిగినది. అదేవిధంగా పురుగుమందుల నమూనాలను తీయడం జరిగింది. ఈ నమూనాలను పరీక్షా నిమిత్తం విశాఖపట్నం మరియు తాడేపల్లిగూడెం ల్యాబ్ నకు పంపుతున్నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. అదేవిధంగా డీలర్లకు ముఖ్యంగా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే చర్యలు తీసుకోబడునని తెలిపారు. అదేవిధంగా రిజిస్టర్స్ ,స్టాక్ బోర్డ్స్ నిల్వలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ లలో ఉన్నటువంటి స్టాకు, గోడౌన్ లో ఉన్నటువంటి స్టాకు అదేవిధంగా ఈపాస్ యంత్రంలో ఉన్న స్టాకు సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని వ్యవసాయ అధికారి డీలర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు డీలర్లు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యాలని తనిఖీ చేసిన

## మండల విస్తరణ అధికారి విస్తరణ అధికారి



**సి.బెళగల్ డిసెంబర్ 19 సూర్య న్యూస్** మండలములోని గొల్లల దొడ్డి గ్రామ పంచాయతిని మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి అకశ్మక తనిఖీ చేశారు గ్రామంలో గల %ాబౌజ% షేడ్ ను సచివాలయంను, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఈరన్న వారి సమక్షంలో పర్శిలించడమైనది. ప్రభుత్వం తెలిపిన పనులను చెయ్యవలసినదిగా సర్పంచ్, మరియు సిబ్బందికి సూచనలు చేయడమైనది.

## కేంద్ర హెూం మంత్రి వెంటనే రాజీ నామ చేయాలి


**ఆలూరు డిసెంబర్19 సూర్య న్యూస్ :** పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా వాక్యాలు



చేశాదని వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీ నామ చేసి క్షమాపణ చెప్పాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి హత్తి బెళగల్ ఈరన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలను ఖండిస్తున్నాం ఆయన మాటల రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టుగా భావిస్తున్నాం భారత రాజ్యాంగం పై దాడిగా అభివర్ణిస్తున్నాం అంబేద్కర్ భారతదేశానికి దశ దిశ నిర్దేశించిన మార్గదర్శి అలాంటి మహనీయులను ఉద్దేశించి ఆయన పేరును ఉచ్చరించే కంటే, విష్ణు భగవాన్ ని పూజించడం మేలు అని చెప్పి మూర?ంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే పార్లమెంట్ సాక్షిగా భారత ప్రజలందరికీ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని అంబేద్కర్ కాళ్లకు ముక్కి క్షమాపణ కోరాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉద్రిక్తం చేస్తామని తెలిపారు.

## పేటలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసుల చర్యలు

**జగ్గయ్యపేట డిసెంబర్19 సూర్యన్యూస్** పట్టణంలోని యన్టిఆర్ సర్కిల్ పరిధిలో రోజు రోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు.




జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు గురువారం మున్సిపల్ పాలక మండలి సహకారంతో రోడ్డు కు అడ్డుగా ఉన్న తోపుడు బండ్లు,బ్యానర్లను తొలగించారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా వాహనాలు పెరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని,దీనికి రోడ్డు పై అమ్ముకుంటున్న స్ట్రీట్ వెండర్స్ అందరు సహకరించాలని సిఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ యస్ఐ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ శ్రీనివాస్ మరియు మున్సిపల్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్ ఆర్ ఎమ్ టి ఆసుపత్రిలో

## వైద్య సేవలు అందించాలి

**ఎమ్మెల్యే నానాజీకి అడబాల వినతి**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 19సూర్య న్యూస్** రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో ఎస్ ఆర్ ఎమ్ టి సంస్థ సి ఎస్ ఆర్ నిధులు రూ. 40 లక్షలతో నిర్మించిన ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందించాలని కోరుతూ కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి మాజీ



సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ వినతిపత్రం అంద జేశారు. రమణ య్య పేటలో ఒక కార్యక్రమానికి హాజ రైన ఎమ్మెల్యే నానాజీకి అడబాల వినతి పత్రాన్ని అందజేశారు. 2016లో ఆసుపత్రిని నిర్మించారని ఇప్పటికీ సుమారు 8 సంవత్సరాల అయిందని అప్పటి నుండి ఆ ఆసుపత్రి నిరుపయోగంగా ఉందని అన్నారు. కాకినాడ రూరల్ మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండలానికి శివారు గ్రామమైన పండూరు లో ఉందని అన్నారు. రమణయ్యపేట తదితర గ్రామ ప్రజలకు ఆ ఆసుపత్రి అందుబాటులో లేక పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం వెళుతున్నారని అన్నారు. ఈ ఆసుపత్రిలో ఒక వైద్యున్ని, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టును నియమించడం వల్ల రమణయ్యపేట గ్రామం తో పాటు వలసపాకల , వాకలపూడి, సర్పవరం, తిమ్మాపురం తదితర గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే నానాజీకి ఇచ్చిన వినతి పత్రంలో అడబాల పేర్కొన్నారు. వైద్య శాఖ మంత్రితో సంప్రదించి ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీని ఇచ్చారు.

## 72వ సారి కస్తూరి విజయ్ రక్తదానం

**మచిలీపట్నం డిసెంబర్ 19సూర్యన్యూస్ :** ప్రముఖ రక్తదాత, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్త కస్తూరి విజయ్ కుమార్ 72వ సారి రక్తదానం చేశారు. మచిలీపట్నం లాలిత్య




హాస్పిటల్ లో ఎం.దేవ కన్య అనే మహిళకు లాప్రోస్కోపిక్ ఎమర్జెన్సీ సర్జరీ కోసం ఏ-పాజిటివ్ బ్లడ్ కావాలని మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు చల్లపల్లికి చెందిన కస్తూరి విజయ్ కుమార్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన విజయ్ కుమార్ తన 72వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు తక్షణమే అంగీకరించి మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశారు. గత కొన్నేళ్ళ నుంచి రక్తదానం పట్ల ప్రజల్లో నిత్యం అవగాహన కలిగిస్తూ తాను క్రమంతప్పకుండా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయటంతో పాటు మరేంతోమందితో రక్తదానం చేయిస్తున్న విజయ్ సేవలను మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు.

# వినూత్న అగ్రిటెక్ ఎల్.ఎల్. పి మార్కెట్ వారి అవగాహన సదస్సు

**సి. బెళగల్ డిసెంబర్ 19 సూర్య న్యూస్** పంట సాగులో రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి,పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా %ఎ%.బెలగల్ మం డలంలోని కొత్తకోట సింగవరం గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించు కోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయి




ల్ రిసువేటర్,లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జి. యమ్ శ్రీనివాస రెడ్డి,మరియు ASM లింగన్న, %ఖీఖ% నాగేష్,గిడ్డయ్య, కె. కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 20 డిసెంబర్, 2024

### రైతుల సమస్యల పరిష్కారం కోసమే

# రెవెన్యూ సదస్సులు

**హొళగుంద డిసెంబర్ 19సూర్య న్యూస్:** రైతులకు భవిష్యత్తులో సమస్యలు లేకుండా రెవెన్యూ రికార్డులను పక్షాళన చేసి వాటిని అన్ని రకాలుగా సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సతీష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సుళువాయి గ్రామంలో గురువారం సర్పంచ్ మౌలాలి మరియు హాసనప్ప,వన్నూరప్పల అధ్యక్షతన రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం "రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతోందన్నారు. రెవెన్యూపరమైన అంశాలు, భూములు వివాదాలకు సంబంధించి కోర్టు కేసుల్లో అధికారులు త్వరితగతిన స్పందించాలన్నారు. మ్యుటేషన్ ప్రక్రియపై పునరాలోచన చేయాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు తాము చేయబోమని, ప్రజాభిప్రాయం మేరకు రీ సర్వే నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం ఇది మంచి అవకాశమన్నారు. ఈ అవకాశంను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు అన్నారు. అనంతరం అధికారులతో కలిసి రెవెన్యూ సదస్సులో పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, వీఆర్వోలు నాగరాజు ,సర్వేయర్ సలిం బాషా, ఫారెస్ట్ ఆఫీసర్ విమల్ కుమార్,దేవాదాయ శాఖ అధికారులు నరేంద్ర,సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు రాఘవేంద్ర , మల్లయ్య స్వామి,మల్లి,రఫీ, గ్రామ ప్రజలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# 21న ప్రపంచ ధ్యానంలో పాల్గొనండి

**ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి**

**ప్రకాశం డిసెంబర్ 19సూర్య న్యూస్** ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా తొలిసారిగా ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21న సమయం రాత్రి 8 గంటలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవి శంకర్ గురుదేవులతో ప్రపంచమంతా ధ్యానం చరిత్రాత్మక ప్రపంచ ఘట్టంలో భాగస్వామి అవుతారని ఆశిస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు కోరారు. కోట్లాదిమంది ఒకే సమయానికి ధ్యానంలో పాల్గొంటారు ఈ ధ్యానాన్ని శ్రీ శ్రీ రవిశంకర్ గురుదేవ్ లైవ్ లో తీసుకుంటారు. 100% ఉచితం ప్రపంచంలోనే అతిపెద్ద శాంతియుత సమూహం ఇది మన లోపల ఆనందాన్ని అనుభవించి దానిని ప్రపంచంతో పంచుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఐక్యరాజ్యసమితి డిసెంబర్ నెల 21,2024 న మొదటిసారి ధ్యాన దినోత్సవాన్ని నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ పాల్గొని ధ్యానం చేపిస్తారన్నారు ప్రపంచమంతా గురుదేవులతో పాల్గొని ధ్యానం చేస్తున్నారన్నారు మన ప్రాంతంలో కూడా మనందరం పాల్గొని మన ప్రాంతంలో శాంతిని నెలకొల్పాలన్నారు మనం మన కుటుంబం వ్యక్తి గతంగా కూడా శాంతిని నెలకొల్పుకుందామని బి.యస్ నారాయణరెడ్డి తెలిపారు వివరాలకు 9441932390 సెల్ నెంబర్ ను ఐ డి ని http://taol.cc/wmd-live సంప్రదించాలన్నారు.




# సమస్యలపై సాగదీత

**ప్రచారానికే రెవెన్యూ సదస్సులు**

**అధికారుల వైఖరికి నిరసనగా తాసిల్దార్ కారు ముందు బైఠాయింపు చేసిన సిపిఎం నాయకులు**

**దేవనకొండ డిసెంబర్ 19సూర్య న్యూస్** రీ సర్వే సందర్భంగా వచ్చిన రెవెన్యూ సమస్యలపై అధికారులు సాగదీత ధోరణి, నాన్చుడు వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపిస్తూ



పాలకుర్తిలో జరిగిన రెవిన్యూ సదస్సు సందర్భంగా తాసిల్దార్ కారు ముందు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు భైఠాయించారు. గురువారం రోజు మండలంలోని పాలకుర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగిన సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ పాలకుర్తి రెవెన్యూ పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు అయితే తాసిల్దార్ గారు మరియు స్పెషల్ ఆఫీసర్ మొక్కుబడిగా సమాధానం చెప్పి వెళ్ళిపోతున్న సందర్భంగా సిపిఎం నాయకులు వీరశేఖర్, మహబూబ్ బాషా, శ్రీనివాసులు తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు రిసర్వే జరిగి పది నెలలు గడుస్తున్నా పదేపదే అధికారులు దృష్టికి చేస్తున్న రెవెన్యూ అధికారులు నాన్చుడ్ ధోరణితో సాగదీస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ సదస్సులు పేరు చెప్పి అధికారులు మొక్కుబడిగా కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెర్నేకల్ రెవిన్యూ పరిధిలోని సమస్యలను గత పది నెలలుగా, అదే విధంగా అక్టోబర్ మాసంలో జరిగిన రెవిన్యూ సదస్సులోనూ అధికారుల దృష్టికి తెచ్చిన ఏ మాత్రం ప్రయోజనం లేకుండా ఉందని, అధికారులు సమస్యల పట్ల చిత్తశుద్ధిలేని వైఖరికి నిరసనగా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కచ్చితంగా మా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడానికి ప్రయత్నం చేశారు అయితే ఆచరణలో పదేపదే అధికారులు దృష్టికి ఇస్తున్న సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం లేదని ఆరోపించారు సమస్యలు పరిష్కారం చేయలేనప్పుడు ప్రజలను ఇబ్బందులు గురి చేసేలా మొక్కుబడిగా రెవిన్యూ సదస్సులు నిర్వహించడం వల్ల ఏం ఫలితం అని వారు ప్రశ్నించారు సమస్యల పరిష్కారం అని ప్రభుత్వం చెబుతున్న క్షేత్రస్థాయిలో పరిష్కార సమస్యల పరిష్కారం శూన్యంగా ఉందని సమస్యల పరిష్కారంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు కచ్చితంగా నెలలోపు సమస్య పరిష్కరిస్తామని హామీ మేరకు సిపిఎం నాయకులు నిరసనలు విరమించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తెర్నేకల్ గ్రామస్తులు రైతులు సమస్యల సంబంధించిన అర్జీదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెస్తున్న తెదేపా నాయకులు..!

**పంచాయతీ కార్యాలయంలో గంటల తరబడి కూర్చుంటున్న తెదేపా నాయకులు..!**

**ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న తెదేపా నాయకులు..!**

**పామిడి డిసెంబర్ 19 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని ఉద్దేశంతోనే చాలామంది పవన్ కళ్యాణ్ అభిమానులు బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసే గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందరికీ న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో కలిసికట్టుగా పనిచేసిన కానీ దీనికి విరుద్ధంగా పామిడి పట్టణంలో మాత్రం కొంతమంది గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే కు చెడ్డపేరు తీస్తూ ప్రతిరోజు పంచాయతీ కార్యాలయంలో గంటల తరబడి కూర్చొని పంచాయతీ ఈవోకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు వివరాలకు వెళితే గత మూడు రోజుల నుంచి కొందరు తెదేపా నాయకులు గంటల తరబడి పంచాయతీ కార్యాలయంలో కూర్చొని ఏవైనా సంతకాల కోసం మహిళలు అర్జీదారులు వస్తే ఏమి మాట్లాడాలో దిక్కుతోచకుండా ఈవో దగ్గర ఏం చెప్పుకోవాలో బయటికి వెళ్లిపోతున్నారు. ఎందుకంటే గురువారం మధ్యాహ్నం ఇద్దరు ముగ్గురు నాయకులు వచ్చి పంచాయతీ కార్యాలయంలో పనిచేసుకొని పోకుండా మేము తెలుగుదేశం పార్టీ నాయకులు



ఎంత సేపైనా ఉంటాం మమ్మల్ని ఎవరు అడ్డగించేదని చెబుతున్నారు ఇలాంటి నాయకులని గంటల తరబడి కూర్చుంటే అందరికీ పనిచేసి ఈవో కూడా చెడ్డపేరు వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక మహిళ సంతకం కోసం వచ్చి దాదాపు రెండు గంటలసేపు బయట కూర్చొని వెళుతున్న మహిళలను అడిగే నాటుడే లేకుండా పోయి ఆ మహిళ ఇంటికి వెళ్లి పోయినది పంచాయతీ కార్యాలయంకు ఏవైనా పనులు ఉంటే పని చూసుకోని వెళ్లిపోవాలి కానీ సమయపాలన టైంలో కాకుండా ఏవైనా పర్సనల్ పనులు ఉంటే దూతో సమయంలో కాకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చేసుకుంటే మంచిదని పట్టణ ప్రజలు కోరుతున్నారు ఏది ఏమైనా గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అందరికీ న్యాయం జరుగుతుందని ఆశించారు కానీ కొంతమంది ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తీస్తున్నారు అలాంటి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు పడకుండా అందరికీ న్యాయం చేసే విధంగా పరిపాలన ఉండాలని పార్టీ నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు.

**రోటరీ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్**

## డాక్టర్ చంద్రకళ చేతుల మీదుగా ఉచితంగా వీల్ చైర్ అందజేత

**తిరుపతి / నాయుడుపేట డిసెంబర్ 19సూర్య న్యూస్** అమ్మ ఫౌండేషన్.. ఫౌండర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు పూదురు గ్రామం చెందిన దేవసేన అను మహిళకు కాళ్లు చేతులు సరిగ్గా లేనిపక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ చంద్రకళ, రోటరీ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉచితంగా వీల్ చైర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో ముఖ్యంగా పేద ప్రజలు మాత్రమే ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేయించుకునే నేపధ్యంలో వారికి మధ్యాహ్నం ఉచిత భోజనం కార్యక్రమం నిర్వహించడం అదేవిధంగా ప్రతి నెల మొదటి వారం ఎయిడ్స్ పేషెంట్స్ కి పౌష్టికాహారం ఇవ్వడం ఒంటరి మహిళలకు కుట్టుమిషన్ ఇవ్వడం ఇలా అనేక పేదలకు సహాయపడే మంచి కార్యక్రమాలు చేస్తున్న అమ్మ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణవేణిని మరియు అమ్మ ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. కృష్ణవేణి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలన్నీ మా అమ్మ ఫౌండేషన్ సభ్యులు సహకారము దాతల యొక్క సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని మాకు అన్ని రకాల సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, రాంబాబు, వెంకటేశ్వర్లు, ప్రసాదు, చాప వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు తుపాకుల రమణయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**:ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి**

**మహానందిడిసెంబర్ 19సూర్య న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం



మహానంది మండల పరిధిలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడంతో పాటు వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేని, వాహనాలు నడిపిన వారికి 20 మందికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓక్కరు వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు, లైసెన్స్, ఉండాలని, హెల్మెట్, తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కేంద్ర హెూం మంత్రి వెంటనే

# క్షమాపణ చెప్పాలి

**అమిత్ షా మాటలు- రాజ్యాంగంపై దాడిగా అభివర్ణిస్తున్నాం**

**గుంతకల్ అంబేద్కర్ విగ్రహం ముందు కుల సంఘాలు నిరసన**

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్19 సూర్య న్యూస్ :** పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను కించపరిచే విధంగా వాక్యాలు చేశాడని వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామిదాస్ మాదిగ, తదితర కులాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం మున్సిపల్ కార్యాలయం పక్కన అంబేద్కర్ విగ్రహం ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామిదాస్ మాట్లాడుతూ పార్లమెంట్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఆయన మాట్లాడిన మాటలను ఖండిస్తూ దళిత సంఘాలు కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలను ఖండిస్తున్నాం ఆయన మాటలను రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టుగా భావిస్తున్నాం భారత రాజ్యాంగం పై దాడిగా అభివర్ణిస్తున్నాం అంబేద్కర్ భారతదేశానికి దశ దిశ నిర్దేశించిన మార్గదర్శి అలాంటి మహనీయులను ఉద్దేశించి ఆయన పేరును ఉచ్చరించే కంటే, విష్ణు భగవాన్ ని పూజించడం మేలు అని చెప్పి మూర?ంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే పార్లమెంట్ సాక్షిగా భారత ప్రజలందరికీ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలి అలాగే భారతీయులందరికీ క్షమాపణ చెప్పాలని ఎస్సీ ఎస్టీ సంఘాలు కుల సంఘాలు ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేశారు, అనంతరం కాపాడుకుంటాం అంబేద్కర్ ఆశయాలను కాపాడుకుంటాం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ సావిదాస్ మాదిగ ,సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు , పౌరహక్కుల సంఘం పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు ,మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలకబాలాంజనేయులు , ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి భీమిలింగ , జిల్లా ఉపాధ్యక్షులు టి వెంకటేశ్వర్లు, గుంతకల్ డివిజన్ కెవిపిఎస్ అధ్యక్షులు జగ్గిలి రమేష్, మద్దిలేటి , సంపత్, లాలెప్ప, రాజేష్, గుంతకల్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



# చాగల్లు లో రెవెన్యూ సదస్సు

**చాగల్లు డిసెంబర్ 19 సూర్య న్యూస్ :** మండలంలోని చాగల్లు లో ఈ రోజు రెవెన్యూ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ని గ్రామస్థాయిలో జరిగిన భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రవేశపెట్టిన రెవిన్యూ సదస్సులు కార్యక్రమంలో భాగంగా చాగల్లు మండలొని చాగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యలను బాధితుల నుండి అడిగి తెలుసుకుంటున్నారు ఈ సందర్భముగా ఎన్డీఏ నాయకులు, అధికారులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.






# చిప్పగిరిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరిలో సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని, సెమీ క్రిస్మస్ వేడుకలు మూడు రోజుల నుండి ముమ్మరంగా సాగుతున్నాయి. దైవ సేవకులు పాస్టర్ టి. జయమ్మ, పోస్టర్ టి. రాజు ల ఆధ్వర్యంలో చిప్పగిరిలో ప్రతి ఇంటింటికీ తిరిగి క్రిస్మస్ వేడుకల సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలను తెలియజేశారు. ప్రతి ఇంట్లో కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రభువు పునరుద్దానుడై జన్మించిన జననము గూర్చి బైబిల్ నుండి వివరించి ప్రార్థనలు చేశారు. చిన్నపిల్లల నాట్యాలతోను, పెద్దల సంగీత వాయిద్యాలతో, ప్రతి వీధిలో, ప్రతి సందులో, ఏసుక్రీస్తు సువార్తను ప్రకటించారు. డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మందిరానికి వచ్చి ప్రార్థనలో పాల్గొనాలని పాస్టర్ జయమ్మ గ్రామస్తులకు తెలియజేశారు. క్రిస్మస్ తాత గ్రామస్తులను పలకరించి చాక్లెట్లను అందజేశారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో సంఘ పెద్దలు సంపత్ కుమార్, స్వామి దాసు, జోసెఫ్ విజయ్ కుమార్, ఇశ్రాయేలు, ఏసేపు, లాజరు, సీమోను, నెహెమ్యా, శ్రీకాంత్, అంజి, మనోహర్, లాబాను, శివ, తోపాటు, ఆత్మ ఫలాలు, చిన్నపిల్లలు, సండే స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కిముడుపల్లి సూపర్ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

**పాడేరు డిసెంబర్ 19సూర్య న్యూస్:** అరకు నియోజక వర్గం పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ సూపర్ సర్పంచ్ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ఎస్



టి సెల్ ప్రధాన కార్యదర్శి కొర్ర. తమన్న అరకు పార్లమెంట్ డి సి సి అధ్యక్షులు శతక. బుల్లిబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వంతల. కృష్ణరావు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, డిశంబర్ 19సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూత కార్యవర్గం ఎన్నిక జరిగింది.గురువారం స్థానిక జిల్లా కలెక్టర్





కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో జీవితకాల చందాదారులతో సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా జిల్లా కలెక్టర్ ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు రక్తదానం చేయడం పై అవగాహన కల్పించాలని సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులకు అవగాహన కల్పించడం రక్తహీనతతో బాధపడే బాలబాలికలకు గుర్తించి బలమైన పోషకాహారం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే విపత్తు సంభవించిన సందర్భాలలో రెడ్ క్రాస్ తరపున సేవలందించాలని జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకొని రక్తదాన శిబిరాలు,జీవితకాల చందాదారులను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1000 మందికి తగ్గకుండా జీవితకాల చందదారులుగా చేర్పించాలన్నారు.వైద్య శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రక్తపు నిలువలను మరింతగా పెంచాలని సూచించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్ లో రెడ్ క్రాస్ శాఖను నిర్వహించేందుకు ఐటిడిఏ పివోలకు ఆదేశించారు. చింతూరు సమీపంలో ఉన్న రెడ్ క్రాస్ భవనాన్ని మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జనరిక్ మెడిసిన్ షాపులను నిర్వహించేందుకు అనుమతి ఇస్తామన్నారు. వరద ప్రాంతాలు,అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జనవరి 15లోగా ప్రజాప్రస్థాన వాహనాన్ని కొనుగోలు చేస్తామన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయానికి 10 సెంట్లు స్థలాన్ని కేటాయించడానికి ఆమోదించారు. విరాళాలతో నిధులను సేకరించి సిబ్బందికి జీతాలకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వ్యాపారులు ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు రెడ్ క్రాస్ సొసైటీ కి సహకరించాలని కోరారు.అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ జిల్లా అధ్యక్షులుగాను, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ చైర్మన్ గాను, ఎస్ గంగరాజు వైస్ చైర్మన్ గాను, జి గౌరీ శంకర్ కార్యదర్శి గాను, పి సూర్యారావు కోశాధికారిగా ఏకాగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా వి జయలక్ష్మి, ఎం గంగాభవాని, ఎస్ సంజీవరావు, టి ప్రసాద్ నాయుడు, వారిలో సిహెచ్ సింహాచలం, జి సుబ్రహ్మణ్యం, డి ఆర్ టి పట్నాయక్, శ్రీనివాస్ ఆనంద్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో, డి సి హెచ్ ఓ డాక్టర్ కృష్ణారావు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ వి. లోహితాస్, జిసిసి కో-ఆపరేటివ్ నెంబర్ బొర్రా నాగరాజు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాలకు... బస్సు సౌకర్యం కల్పించండి


**బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రజలు**

**రవాణా శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**మహబూబాబాద్ డిసెంబర్ 19 సూర్య న్యూస్:-** బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని స్థానిక ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా



కలిశారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో రూట్ -1 మహబూబాబాద్ నుండి బోడగుట్ట తండ మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, కొత్త పాత ఇర్సులాపురం, రామగుండాల, జగత్రావుపేట కంబాలపల్లి నారాయణపురం ఇల్లందు రూట్ - 2 మహబూబాబాద్ నుండి కంబాలపల్లి, గురిమెళ్ళ వినోభానగరం, గౌరారం, బాలాజీ పేట, పెత్తళ్లగడ్డ బయ్యారం రూట్ -3 మహబూబాబాద్ నుండి గంధంపల్లి,కోటగడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి కస్తూరినగరం, గంధంపల్లి ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే నామలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు.వారిని చూసేందుకు వచ్చే వారి తల్లిదండ్రుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున రాష్ట్రంలో ఉండబడే ప్రతి ఒక ప్రైవేట్ ఆర్టీసీ బస్సులను నామలపాడు స్టేజి దగ్గర స్టాప్ చేయాలనీ వినతి పత్రం అందజేశారు.ఇల్లందు నియోజకవర్గ ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినతి పత్రాన్ని అందుకొని సానుకూలంగా స్పందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులకు గురి కాకూడదని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నాం.అలాంటిది ఏజెన్సీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందికి గురి కాకుండా ఎలాంటి జాప్యం లేకుండా త్వరితిగతిన బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలి

**ఈ మూడు నెలలు ఉపాధ్యాయులకు మెడికల్ ఎమర్జెన్సీ అయితే తప్ప దీర్ఘకాలిక సెలవులు మంజూరు చేయకూడదు**

**డిప్యూటీ డిఈఓలు, ఎం ఈ వో లు ప్రతి పాఠశాలకు వెళ్లి పర్యవేక్షణ చేయాలి**

**15 రోజుల్లోపు వర్చువల్ తరగతుల ద్వారా విద్యార్థులకు బోధన : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబరు 19 సూర్య న్యూస్** ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతం పెంపుపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమ వసతి గృహాల వార్డెన్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్షలో భాగంగా గత సంవత్సరం తక్కువ పర్సంటేజ్ వచ్చిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ వో లతో మాట్లాడారు.. గత సంవత్సరం ఎందుకు తక్కువ పర్సంటేజ్ వచ్చింది, ఈ ఏడాది పాస్ పర్సంటేజ్ పెంపుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు అని కలెక్టర్ లోతుగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మూడు నెలలు పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఉపాధ్యాయులకు మెడికల్ ఎమర్జెన్సీ, జెన్యూన్ రీజెన్ ఉంటే తప్ప దీర్ఘకాలిక సెలవులు మంజూరు చేయకూడదని కలెక్టర్ హెడ్ మాస్టర్ లను ఆదేశించారు.. వ్యక్తిగత,ప్రైవేట్ అఫైర్స్ మీద సెలవు మంజూరు చేసి ఉంటే వారి సెలవులు రద్దు చేసి వెనక్కి పిలిపించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు..కొంతమంది విద్యార్థుల భవిష్యత్తు ఈ పరీక్షల మీద ఆధారపడి ఉందని ఉపాధ్యాయులు గుర్తు పెట్టుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.పదవ తరగతి విద్యార్థులు ఏ సబ్జెక్టులోనూ ఫెయిల్ కాకూడదని ఆ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ఉపాధ్యాయునికి రెస్పాన్సిబిలిటీ ని ఫిక్స్ చేయాలన్నారు..హెడ్ మాస్టర్ తో పాటు ఏ సబ్జెక్టు లో ఫెయిల్ అయితే ఆ టీచర్ కూడా బాధ్యత తీసుకోవాలన్నారు.. ప్రతి విద్యార్థి మీద ఫోకస్ ఉండాలన్నారు.. ప్రధానంగా బి, సి గ్రేడ్ విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.వసతి గృహాల్లో వార్డెన్స్ కూడా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ముఖ్యంగా విద్యార్థి ఏమి చదివితే పరీక్షలో పాస్ అవ్వగలడు అనే అనే అంశం మీద దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు..ఆ మేరకు పరీక్షల్లో వస్తాయి అనుకునే ముఖ్యమైన ప్రశ్నలు తయారు చేసి వాటిని నేర్పించి, వాటిపై









తరచు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అలా తరచు విద్యార్థి పరీక్షలు రాయడం వల్ల సబ్జెక్టు లో పట్టు వచ్చే అవకాశం తో పాటు పరీక్షలంటే భయం తొలగిపోతుందని కలెక్టర్ సూచించారు. నేడు సాంకేతికత అందుబాటులో ఉన్న నేపథ్యంలో యూట్యూబ్ ద్వారా కూడా పాఠాలు కూడా వారికి బోధించేలా చూడాలన్నారు. ఇప్పటికే మెటీరియల్ నోట్స్ ఇచ్చామని అవసరమైతే స్పెషల్ మెటీరియల్ కూడా తయారు చేసి విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు.డిప్యూటీ డిఈఓలు, ఎంఈఓలు వారి మండలాల పరిధిలోని అన్ని పాఠశాలలకు వెళ్లి ఈ అంశంపై పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.. లోపాలు ఏమైనా ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు.. పాఠశాలల్లో సిలబస్ పూర్తి అయింది కాబట్టి ఈ మూడు నెలలు పూర్తిగా పరీక్షలకు విద్యార్థులను పూర్తిగా సన్నద్ధం చేయాలన్నారు. వలసలు వెళ్లే గ్రామాల్లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు.. ఈ మూడు నెలలు పాఠశాలలకు రాకపోతే ఫెయిల్ అవుతారని తల్లిదండ్రులకు చెప్పేలా, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని డీఈవో ను ఆదేశించారు. వలసలు వెళ్లే అన్ని ప్రాంతాల్లోనూ ఈ విధమైన సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో కన్నడ భాష ఎక్కువగా మాట్లాడతారని కొంతమంది ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, ఏ మీడియంలో నైనా పరీక్షలు వ్రాసే అవకాశం ఉందని, ఆ మేరకు పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన టీచర్స్ బెస్ట్ ప్రాక్టీసెస్ కూడా రికార్డ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు.15 రోజుల్లోపు వర్చువల్ తరగతుల ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యా వాలంటీర్లకు నియామకానికి సంబంధించి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.2023-24వ సంవత్సరంలో 50శాతం తక్కువ పురోగతి సాధించిన హొళగుంద, కౌతాళం, తుగ్గలి, చిప్పగిరి, హాలహర్వి, మంత్రాలయం, నందవరం, సి.బెలగల్, వెల్దుర్తి మండలాల ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు,ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలు సెయింట్ మేరీస్ హై స్కూల్, కోల్స్ మెమోరియల్ హై స్కూల్, ఈసీఎం బాలికల హైస్కూల్, బాల విద్యానికేతన్ హై స్కూల్ (ప్రైవేటు అన్ ఎయిడెడ్)ల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.ఎయిడెడ్ పాఠశాలల్లో తక్కువ పాస్ పర్సంటేజ్ రావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వచ్చే సంవత్సరంలో ఈ విధమైన పరిస్థితి రాకూడదని కలెక్టర్ డిఈఓను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.అదే విధంగా తక్కువ శాతం పురోగతి సాధించిన జిల్లా పరిషత్ హైస్కూల్ రామళ్లకోట, బిల్లేహాల్, గోవర్ధనగిరి, గజేహల్లి, నెత్రవతి, అర్దగేరి, పెద్ద నేలటూరు హెడ్మాస్టర్లతో మాట్లాడి, కారణాలు అడిగి తెలుసుకున్నారు..ఈ ఏడాది వంద శాతం పురోగతి సాధించాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.అనంతరం పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.అదే విధంగా ఢిల్లీలో జరిగిన 68వ జాతీయస్థాయి కరాటే అండర్ 17 బాలుర భాగంలో కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారులు వెంకట శ్రీ దినేష్ స్వర్ణ పతకం, అండర్ 14 బాలుర విభాగంలో కంచి హవీష్, హేమంత్ కుమార్ రెడ్డి వెండి పథకాలు, బాలికల విభాగంలో కురిమెట్ల యశ్మిత, గోపగ్న వెండి పథకాలు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఈఓ శామ్యూల్ పాల్, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, డిసిఓ శ్రీదేవి, అసిస్టెంట్ కమీషనర్ చంద్రభూషణం, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నీ కలిసిన భారత మాజీ క్రికెటర్ ఢిల్లీ క్యాపిటల్ డైరెక్టర్ వేణు గోపాలరావు

**అరకు కాఫీ నీ ప్రమోట్ చేయాలనీ కోరిన చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**పాడేరు డిసెంబర్ 19సూర్య న్యూస్** భారత మాజీ క్రికెటర్ ఢిల్లీ క్యాపిటల్ డైరెక్టర్ వేణుగోపాలరావు గురువారం విశాఖపట్నం లో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడు జీసీసీ బలోపేతనికి సలహాలు ఇవ్వాలని అరకు కాఫీ నీ ప్రమోట్ చేయాలనీ క్రికెట్ స్టేడియంలో అరకు



కాఫీ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని భారత మాజీ క్రికెటర్ ఢిల్లీ క్యాపిటల్ డైరెక్టర్ వేణు గోపాలరావు ని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.

## గర్భవతుల జాగ్రత్తలపై ఎ ఎన్ ఎం లకు అవగాహన సదస్సు

**పాడేరు డిసెంబర్ 19 సూర్యన్యూస్ :** గర్భవతులు ప్రమాదకర స్థితిలో ఉన్నప్పుడు ఏ ఎన్ ఎం లు ఏ విధంగా గుర్తించాలి. ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అనేదానిపై ఏ ఆర్ ఎం యూనిట్ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ తో కలిసి టి ఎన్ ఆర్ సి భవనంలో ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్, మేనేజ్మెంట్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని డి పి హెచ్ ఎన్ ఓ, టి పి ఓ, ప్రోగ్రాం డేటా మేనేజర్ ధనలక్ష్మి అన్నారు. ఈ





సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు ప్రమాదకర స్థితిలో ఉన్నప్పుడు వారిని ఎలా గుర్తించాలి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి గర్భవతులకు వైద్యం ఎలా చేయాలి వైద్య అధికారులకు, స్పెషలిస్ట్ కి ఏ విధంగా రిఫరల్ చేయాలనే దానిపై ఏ ఎన్ ఎం లకు అవగాహన ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎం మాన్ టీం డా చందన, డా రోహిణి, డా అంగతంబిడి కృష్ణమూర్తి, భాస్కర్, ప్రశాంత్ కుమార్, అల్లూరి జిల్లా ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఎంపీ కి చికిత్స అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి

**పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ వ్యవహారశైలి బాగలేదు ...కేవలం షో రాజకీయం కోసం కాంగ్రెస్ ఆరాటం**

**తోటి ఎంపీ లకు పార్లమెంట్ ఆవరణలో ప్రథమ చికిత్స అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందనకు పలువురు ఎంపీల అభినందనలు**

**నంద్యాల డిసెంబర్ 19 సూర్య న్యూస్** ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పోటా పోటీగా నిరసనలు చేపట్టారు.ఈ పోటా పోటీ నిరసనల్లో ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయాలు అయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదని, కేవలం షో కోసం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ నిరసన చేసిందని, కాంగ్రెస్ ఎంపీ ల వ్యవహారశైలీని అందరూ గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయాలు సరికాదన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత %ణతీ%.బి ఆర్ అంబేద్కర్ ను బుధవారం లోక్ సభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచేవిధంగా మాట్లాడాడని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ లు పార్లమెంట్ ఆవరణలో గురువారం నిరసన ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ ల నిరసన ర్యాలీ కి వ్యతిరేకంగా బిజెపి ఎంపీలు కూడా పార్లమెంట్ ఆవరణలో నిరసన ర్యాలీ చేశారు. పోటా పోటీ నిరసన ర్యాలీలో ఇద్దరు బిజెపి ఎంపీలకు బలమైన గాయాలు తగిలాయి. బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగీ తలకు బలమైన గాయం, మరో బీజేపీ ఎంపీ ముకేష్ రాజ్ పుత్ కు కూడా గాయాలు కావడంతో వారికీ వెంటనే నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఇద్దరు బీజేపీ ఎంపీలను ఆసుపత్రి కి తరలించారు. టీడీపీ ఎంపీ డాక్టర్ శబరి స్పందించిన తీరును పలువురు ఎంపీ లు అభినందించారు.



### అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసినా
## వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : సిపిఐ(యం)

**పాడేరు డిసెంబర్ 19సూర్య న్యూస్:** రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ను కించపరిచేలా, దేశ ప్రజల



మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర హోంమంత్రి అమిత్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని దీన్ని సిపిఐ(యం) జిల్లా కమిటీ ఖండిస్తున్నదని , అప్పల నర్సఅన్నారు. భారత రాజ్యాంగం రూపశిల్పి అయిన డాక్టర్ అంబేద్కర్ గురించి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయడంగర్హనీయం. దీనితో ఆయన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు.అమిత్ షాకు హోంమంత్రిగా కొనసాగే హక్కు లేదని సిపిఐ(యం) భావిస్తున్నదని. ఇటువంటి వ్యాఖ్యలకువ్యతిరేకంగా ప్రజాతంత్రవాదులు, మేధావులు, లౌకిక, సామాజిక వాదులు సంఘాలు నిరసనలుతెలియజేయా ల్సిందిగా సిపిఐ(యం) కోరడ మైందని అన్నారు.

## నేడు కలెక్టరేట్ లో ఉద్యోగుల గ్రీవెన్స్


**జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్**



**పాడేరు డిసెంబరు 19సూర్య న్యూస్:** ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం 4 గంటల నుండి కలెక్టరేట్లో ప్రభుత్వ ఉద్యోగులు గ్రీవెన్స్ నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఉద్యోగుల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆ దిశగా పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఉద్యోగుల గ్రీవెన్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### దేశ ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా
## క్షమాపణలు చెప్పాలి – ఎస్డీపీఐ డిమాండ్

**హొళగుంద డిసెంబర్ 19సూర్య న్యూస్:** ఈనెల 17వతేదీన పార్లమెంట్ సమావేశాలలో బిజెపి పార్టీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో మంత్రి పదవి నుండి వైదొలగించాలని దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా పత్రికా సమావేశం నందు ఎస్డీపీఐ ఆలురుఅసెంబ్లీ అద్యక్షులు హమీద్, ప్రధాన కార్యదర్శి సుబాన్ మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవహేళన చేయడం రాజ్యాంగాన్ని అవహేళన చేయడమే బిజెపి చేస్తున్న నీఛ రాజకీయాలకు రాజ్యాంగాన్ని గౌరవించే దేశ ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని దీనిపై బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకు యస్ డి పి ఐ సహించేది లేదని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో %బాణూ×%, నాయకులూ సలాం , హఫీజ్, హరున్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వానికే ప్రజామద్దతు.
## తెదేపాలో భారీ చేరికలు

**ఏపీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**

**గడచిన ఐదు ఏళ్ళు రాక్షస పాలన, నేడు రాష్ట్రంలో చంద్రన్న చల్లని రామపాలన కొనసాగుతుంది**


**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 19 సూర్య న్యూస్** నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు గురువారం



కంచికచర్ల మండలం కీసర గ్రామము నుంచి పరిటాల రాము ఏడీఐడీసీ డైరెక్టర్, గ్రామ సర్పంచ్ పేరం నరసమ్మ పరిటాల దివ్య గ్రామ మాజీ సర్పంచ్, సంగీత భాస్కరరావు గ్రామ మాజీ సర్పంచ్, జవ్వాజి సైదేశ్వరరావు, ఆకుల శ్రీనివాసరావు, చలామలా స్వామి, తక్కెడ వెంకటేశ్వరరావు వారి అనుచరులు 360 కుటుంబాలతో కలిసి తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగినది. వీరిని కూటమినేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్,శాసనసభ్యులు తంగిరాల సౌమ్య వారిని పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఈ రోజు పార్టీలోకి విచ్చేసిన ప్రతిఒక్కరిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము గడచినా ఐదేళ్ళ రాక్షస పాలన నుంచి ఆంధ్రరాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో స్వేచ్ఛ ఊపిరిని పొందారు. సంక్షేమం పేరిట అప్పులు తెచ్చి పప్పుబెల్లాలుగా పంచి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన సంగతి అందరికి తెలుసు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే కూటమికి 164 సీట్లను రాష్ట్ర ప్రజానీకం అతిభారీ మెజారిటీతో ఇచ్చి గెలిపించారు. సూపర్ సిక్స్ లో భాగంగా పెన్షన్ పెంపుదల,ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలండర్ల పంపిణి చేసుకొంటూ పోతున్నాము. గత పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు అధ్వాన పరిస్థితికి చేరితే ఈ కూటమి ప్రభుత్వంలో వాటిని అభివృద్ధిపరుస్తూ ముందుకు పోతున్నాము. ఆయకట్టు చివరి ఎకరా వరకు నీరు అందించే దిశగా పని చేస్తున్న రైతు పక్షపాతి ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం ఇంతటి అభివృద్ధి, సంక్షేమంతో ఆకర్షితులవుతున్న ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలోకి రావడం నిజంగా హర్షణీయం ఈ రోజు పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒక్కరిని పేరు పేరునా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

## పట్టణంలో నేడు పలుచోట్ల విద్యుత్ అంతరాయం

**పులివెందుల డిసెంబర్ 19 సూర్య న్యూస్** శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33 కేవీ ఎలక్ట్రికల్ లైన్స్ క్రింద చెట్లు కొట్టు కార్యక్రమం



ఉన్నందున పులివెందుల పట్టణం లోని ఫైర్ స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, శ్రీనివాస హాల్ రోడ్డు, జెండా మాను వీధి, రోటరీ పురం, ఉలిమెల్ల రోడ్డు అహోబిలాపురం, ముద్దనూరు రోడ్డు, చెన్నారెడ్డి కాలనీ, నగరిగుట్ట, చిన్నన్న రూములు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని జెఈ కే.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున దయచేసి వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తా

**- ఏలూరు ఎంపీ మహేష్ కుమార్**

**జాతీయ రైతు దినోత్సవం సదస్సులో మాట్లాడిన ఎంపీ.**

**ఏలూరు/పశ్చిమగోదావరి డిసెంబరు19సూర్య న్యూస్** రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో గురువారం జరిగిన సదస్సుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైస్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పిలిచే ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఏలూరు జిల్లాలో మెట్ట, మాగాణి, వాణిజ్య వంటి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారని, రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. తాను ఎంపీగా విజయం సాధించిన అనంతరం పామాయిల్, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్నికల సమయంలో పామాయిల్ టన్ను రూ.12 వేలు ధర పలకగా రూ.17 వేలు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో ప్రస్తుతం రైతులకు రూ.20 వేలు





పైచిలుకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఎంపీ తెలిపారు.పంట ఉత్పత్తిపై పరిమితి ఉండటం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని పొగాకు సాగు చేస్తున్న రైతులు ఎంపీగా గెలిచిన మరునాడే తన ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారని, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట ఉత్పత్తి పరిమితిని ఎత్తి వేయించడం వల్ల పొగాకు రైతులకు రూ.110 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీ స్పష్టం చేశారు. ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్ అందించడంతో పాటు రాయితీపై విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. రైతులకు మరింతగా గిట్టుబాటు ధర కల్పించడానికి ఏలూరు జిల్లా పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.

### అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకల లో
## పామిడి జనసైనికులు

**పామిడి డిసెంబర్ 19 సూర్య న్యూస్** అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు అనంతపురంలో గురువారం తెలుగుదేశం పార్టీ



నాయకులు జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు పామిడి పట్టణంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జనసైనికులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో అందరినీ కలుపుకొని పోయే వ్యక్తి మనసున్న మారాజు అంబికా లక్ష్మీనారాయణ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని న్యాయం జరుగుతుందన్నారు ఎందుకంటే కష్టపడి పని చేశారు కనుక కార్యకర్తలను అందరు చిరునవ్వుతో స్వాగతిస్తూ ఉన్నటువంటి జిల్లాలో నాయకుడు ఎవరైనా ఉన్నారంటే కేవలం అంబికా లక్ష్మీనారాయణ మాత్రమే తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొట్టాల సూర్యనారాయణ ,వడ్డే రాము ,నక్కల రామాంజనేయులు ,నాగేంద్ర ,నవీన్, రాజు,రవితేజ ,నరేష్, రాజు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై తిమ్మారెడ్డి



**సి.బెళగల్ డిసెంబర్ 19సూర్య న్యూస్** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై తిమ్మారెడ్డి ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, అదేవిధంగా ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్ తప్పనిసరిగా ఉండాలని ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న
## దుకాణాలపై దాడులు

**పులివెందుల డిసెంబర్19 సూర్య న్యూస్** పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం గురువారం పురపాలక సంఘ పరిధిలోని గాంధీ సర్కిల్ రోడ్డు నుండి కొత్త




బస్టాండ్ రోడ్డు వరకు రోడ్డు కు ఇరువైపుల ఉన్న పలు దుకాణాలపై మున్సిపల్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ యన్.రాఘవేంద్ర ఆధ్వర్యంలో శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీ లతో కలిసి ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు మరియు ప్లాస్టిక్ క్యారీబ్యాగుల పై రైడింగ్ నిర్వహించి వాటిని స్వాదీనం చేసుకొని పెనాల్టీలు విధించడం జరిగింది. ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల అమ్మకం చేసే అంగళ్ళ లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకుండా ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగుల, స్టీల్ క్యారియర్లు వాడాలని వారు తెలిపారు.

### రైతు బజారులో కూరగాయలు...
## అధిక ధరలకు విక్రయిస్తే ఉపేక్షించబోం

**అధిక ధరలు వసూళ్లు చేస్తే సంబంధిత విక్రయదారుల లైసెన్సును రద్దు చేస్తాం**

**రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారపౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**ఏలూరు/నూజివీడు డిశంబరు 19 సూర్య న్యూస్** నూజివీడు పట్టణములోని రైతు బజారులో అమ్మే కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తే ఉపేక్షించబోమని రాష్ట్ర గృహనిర్మాణ



మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి హెచ్చరించారు. రైతు బజారులో ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా అధిక ధరలకు కూరగాయలు విక్రయిస్తున్నట్లు మంత్రి కొలుసు పార్ధసారధిదృష్టికి కొంత మంది. వినియోగదారులు తీసుకు రాగా దానిపై మంత్రి స్పందిస్తూ వెంటనే రైతు బజారు అధికారులను ఈవిషయంపై హెచ్చరిస్తూ రైతుబజారులో పేద, సామాన్య ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండాలని, ధరలు భారం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజారులు ఏర్పాటు చేసిందన్నారు. అటువంటి రైతు బజారులో తమకు నచ్చినట్లు అధిక ధరలు వసూలు చేస్తే ఇటు అధికారులకు, కూరగాయల విక్రయదారులపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. రైతు బజారులో అధిక ధరలు వసూళ్లు చేస్తే సంబంధిత విక్రయదారుల లైసెన్సును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు. రైతు బజారులో ప్రతిరోజు ధరల పట్టిక తప్పని సరిగా ప్రదర్శించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు బజారులో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలన్నారు.మంత్రి ఆదేశాలతో వెంటనే రైతు బజారు అధికారులు విక్రయదారులందరికి సంబంధిత ఆదేశాలు జారీ చేశారు.

## భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కారం

**పత్తికొండ ఆర్డీఓ భారత్ నాయక్**

**హాలహర్వి డిసెంబర్ 19సూర్య న్యూస్ :** భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కారం అన్నారు.గురువారం హాలహర్వి మండలం కామినవాల్ గ్రామంలో రెవెన్యూ



సదస్సులో పత్తికొండ ఆర్డీఓ భారత్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆర్డీఓ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీలను భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.భూ సమస్యలును పరిష్కరించడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాము అన్నారు.పట్టాదారు పాసుపుస్తకాలో పేర్ల చేర్పులు,మార్పులు ,రైతులు సాగులో లో ఉన్న ఆన్లైన్లో పేరు లేకపోవడం వంటి సమస్యలకు పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు.రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి సిసి రోడ్డు డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వృద్ధురాలు ఆర్డీవోను కోరారు. వెంటనే ఆర్డిఓ స్పందించి ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి సీసీ రోడ్డు పరిశీలించి వారం లోపల సమస్యలను పరిష్కరించాలని ఉన్నత అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నజ్మాబాను,ఆర్ ఐ మహేష్ ,మండల సర్వేయర్ మంజు భార్గవి,వీఆర్వోలు రాఘవేంద్ర స్వామి ,లింగప్ప, మస్తాను, పెద్దన్న,వీరేష్,ఈరప్ప, హనుమంతు, నాగరాజు, ఇంజనీరింగ్ రెస్టారెంట్ చంద్రబాబు,రోషన్ వలి,సర్వేయర్ విరంజిని ,టిడిపి నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కృష్ణ నాయకుడు,నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నీ అవమానించడం సరికాదు...మధు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 19 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం విద్యానగర్ ఆరో లైన్ లో ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ ప్రొప్రైటర్ కరిసే.మధు గురువారం అంబేద్కర్ బొమ్మకు పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగ మూలంగానే నేను ఈరోజు ఈ షాపు నడుచుకోగలు గుతున్నానని, ఎంతోమంది నా వ్యాపారానికి ఆటంకాలు కలిగించిన కానీ అంబేద్కర్ రాజ్యాంగం ఒకటే నాకు ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్లో కేంద్రమంత్రి అమిత్ షా అవమానించడం సరికాదని ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ యజమాని కరిసే మధు తెలియపరిచారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి అమిత్ షా అవమానించడం చాలా సోషనీయంగా ఉందనిపిస్తున్నారు.కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని పార్లమెంటులో ఎగతాళి చేసి మాట్లాడటం



కరెక్ట్ కాదని,ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదేపదే అతడిని స్మరించుకుంటారు,దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా ! అని అనడం ఎంతవరకు న్యాయమని.మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయింది అని అనడం కరెక్ట్ కాదని. కానీ యావత్ ప్రపంచమే ఒకపక్క అంబేద్కర్ నామాన్ని జపిస్తుంటే,భారతదేశంలో అంతట రాజ్యాంగాన్ని అనుసరిస్తూనే,మరొక ప్రక్క కేంద్రమంత్రి పార్లమెంట్ లోనే అంబేద్కర్ పేరు అనటానికి ఇంత నామాషాగా ఉంటే,మరి భారత దేశంలో ఉన్న దళితులపై ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో కనబడుతుందని అన్నారు.భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏది ఏమైనప్పటికీ కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని అప్పుడే అంబేద్కర్ ఆత్మ శాంతిస్తుందని కరిసే మధు ఆయన షాపులో ఉన్నటువంటి అంబేద్కర్ బొమ్మకు పాలాభిషేకం చేసినారు.ఈ కార్యక్రమంలో రాయప్ప,యేసు దయ స్థానికులు పాల్గొన్నారు.

# గిరిజన భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**రెవెన్యూ సదస్సులతో న్యాయం జరగాలని వినతి పత్రం**

**ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంభ నాగరాజ**

**సానుకూలంగా స్పందించిన రెవెన్యూ సిబ్బంది**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 19 సూర్య న్యూస్:** ఎర్ర వారిపాలెం మండలంలో ఉన్న గిరిజనుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంభ నాగరాజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




గురువారం మండల తహసిల్దార్ పరమేశ్వర్ రావు ఆధ్వర్యంలో కూరపర్తి వారిపల్లి నందు గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంభ నాగరాజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఎంతోమంది గిరిజన కులాల వారు భూమి లేక నిరుపేదలుగా ఉన్నారని అన్నారు. ఎంతోమందికి తమ భూమి కి సంబంధించిన సరియైన పత్రాలు రికార్డుల్లో నమోదు కాక ఉన్నాయని అన్నారు. వాటిని అన్నింటిని గుర్తించి ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. భూమిలేని ఎన్నో దళిత గిరిజన కుటుంబాలు ఉన్నాయని వారందరికీ ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని కోరారు. దళిత గిరిజన గ్రామాలకు స్మశాన స్థలాలు లేకుండా ఉన్నాయని ఇప్పటికైనా వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి స్మశాన స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఎస్టీల గోడును పట్టించుకునే పరిస్థితులు లేవని, అయితే ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం ఇది మంచి ప్రభుత్వం లోనే సాధ్యమైందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో ఎర్రవారిపాళ్యం మండలంలో శాశ్వత పనుల అభివృద్ధికి మహర్దశ కలిగిందన్నారు. ఈ కార్యక్రమం లో రమణ, ఆర్ వెంకటేష్ సుబ్రహ్మణ్యం దాణాసి రమణయ్య తలకోన నీటి సాధన కమిటీ గౌరవ అధ్యక్షుడు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనంతపురం ఏం. పి అంబిక లక్ష్మీ నారాయణ జన్మదిన వేడుకలు

**చిలమత్తూరు డిసెంబర్ 19సూర్య న్యూస్ :** మండల తెలుగు దేశం తెలుగు యువత నాయకుడు నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణం లో నున్న దివంగత నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఘనంగా కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలు సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం పుట్టినరోజు వేడుకలు భాగంగా మండల పరిధిలోని ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు, అందజేసి తర్వాత కాపు చన్నంపల్లి గ్రామం పాఠశాల నందు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్ను,పెన్సిల్, తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పాలు, బ్రెడ్, బిస్కెట్, స్వీట్లు,పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబికా లక్ష్మీనారాయణ అన్న జన్మదిన వేడుకలు భాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎంతో ఘనంగా జరిపారు, ఈ కార్యక్రమం లో నాగేంద్ర, నరేష్. నారాయణ స్వామి, శివప్ప,అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖయాతలపై... సీపీఎమ్ నాయకులు ఎస్ భగత్ డిమాండ్

**దేవరపల్లి డిసెంబర్ 19సూర్య న్యూస్** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సిపిఎం నాయకులు ఎస్ భగత్ డిమాండ్ చేశారు అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దేవరపల్లి మండలం త్యాసంపూడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి అవహేళనగా మాట్లాడటం దారుణం అన్నారు భారతదేశ ఐక్యతకు భారత రాజ్యాంగం ప్రాణం వంటిదని అన్నారు రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్ర కేంద్ర బిజెపి ప్రభుత్వం చాప కింద నీరులా చేస్తుందని విమర్శించారు అమిత్ షా మాటలు వెనక బిజెపి పెద్దల ప్రమేయం ఉందని అన్నారు భారత రాజ్యాంగం స్థాని మనువాదాన్ని స్థాపించాలని కుట్ర తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు జమిలి ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశంలో ప్రాంతీయ పార్టీల్ని నాశనం చేయాలని కుట్ర దాగుందని తెలిపారు జమలి ఎన్నికలు భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తి కె విరుద్ధం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వా రా కృష్ణారావు అయినపర్తి శ్రీనివాసరావు అంబేద్కర్ యూత్ నాయకులు మానుపాటి రామకృష్ణ మర్పట్ల రత్తయ్య వారా నందబ్బులు వి ప్పర్తి చంద్రారావు యంగల చందు వారా కృష్ణ ప్రసాద్ గల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు విద్యార్థుల శక్తిసామర్థ్యాలుపెంపొంది స్తాయి

**చర్ల డిసెంబర్ 19 సూర్య న్యూస్:** ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు విద్యార్థుల శక్తిసామర్థ్యాలు పెంపొంది స్తాయని చర్ల ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి గజ్జెల్లి శ్రీనివాస్ అన్నారు . హాస్టల్ లోనొ 7,8 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు గురువారం ఆయమ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ అందించే ఫలాలను సద్వినియోగం చేసుకుని విధ్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కోరారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణను కలిగి ఉండాలన్నారు. అలా ఉన్నప్పుడే గొప్ప స్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తాను కూడా ఇలాంటి వసతిగృహాల్లోనే చదువుకోని ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఆక్స్ఫర్డ్ డిక్షనరీ సహాయంతో ఆంగ్ల భాషపై పట్టు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన కార్యదర్శి NMD ఫిరోజ్ ఆదేశాలతో 38వార్డులో అభివృద్ధి పనులు

**శరవేగంగా రోడ్డు పనిని పూర్తి చేసినందుకు 38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు**

**నంద్యాల డిసెంబర్ 19 సూర్య న్యూస్** జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి %చీవీణ% ఫిరోజ్ ఆదేశాల మేరకు ఇటీవల వార్డు పర్యటన భాగంగా జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలో భాగంగా పాస్టర్ సురేష్ కుమార్ సమస్యను %చీవీం% ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్లగా చర్చికి వెళ్ళడానికి రోడ్డు సరిగ్గా లేదు అని %చీవీం% ఫిరోజ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అక్కడే ఉన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు తెలియజేయగా వెంటనే సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి రోడ్డు పనిని 24 గంటల్లో పూర్తి చేసినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం 5సంవత్సరాల లోపు వైస్సార్ నగర్, నందమూరి నగర్ ని పూర్తి అభివృద్ధి చేస్తానని అలాగే వైసీపీ ప్రభుత్వం వల్లే 38 వార్డులో విస్తరణ పనులు పూర్తి కాకుండా ఆగిపోయాయి. రోడ్డులో ఉన్న గుంతలు కారణంగా తరచూ ప్రమాదాలకు గురవుతున్నాం. దాదాపు 6 నెలలుగా దుమ్ము, ధూళితో నానా అవస్థలు పడుతున్నాం. ఈ రోడ్డుపై ప్రయాణంతో తరచూ వాహనాలు రిపేర్కు వస్తున్నాయి.





రోడ్డుపై ఉన్న దుమ్ము నివాసాల్లోకి రావడంతో భోజనం తినడానికి చాలా ఇబ్బందిగా ఉంటోంది. రోడ్డుపై ఏర్పడిన గుంతలు కారణంగా వంద మందికిపైగా వార్డు ప్రజలు గాయపడ్డారు. వర్షకాలంలో రోడ్డు ఏదో గుంత ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది ,అలాగే 38 వార్డులో విస్తరించే క్రమంలో చేపట్టిన పనులను అసంపూర్తిగా వదిలేశారు. దీని వల్ల గుంతలు, దుమ్ము, ధూళి మధ్య ప్రయాణం సాగించలేక వాహనదారులు నరకయాతన పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డుపై గుంతల్లో పడి కాళ్లు చేతులు విరిగి ప్రాణాలు పోతున్నా కానీ స్థానిక వైసిపి కౌన్సిలర్ కు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకున్న పాపాన పోలేదని గుర్తుచేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించిన హొళగుంద సమగ్ర శిక్ష ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం

**హొళగుంద డిసెంబర్ 19సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులు 10 డిసెంబర్ 2024 నుండి తమ హక్కుల సాధనకై నిరవధిక సమ్మెను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి క్రమబద్ధీకరణ హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా సమస్యలపై చర్యలు తీసుకోకపోవడం వారికి నిరాశ కలిగించిందని ఈ నేపథ్యంలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ జీవనోపాధి, భద్రత,మరియు ఇతర హక్కుల కోసం నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జేఏసీ నాయకులు పి.సాయిబేష్, కే.పంపావతి,ఎం.లక్ష్మప్ప,ఈ. రేణుక,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరిక

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 19 సూర్య న్యూస్** విజయవాడలోని గురునానక్ కాలనీ నందు విజయవాడ రూరల్ మండలం అంబాపురం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ తోడేటి విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి తోడేటి బెంజిమెన్, పెనుమత్స అనిల్ కుమార్ లు రాజీనామా చేసి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి జనసేన సామినేని ఉదయభాను సాదరంగా ఆహ్వానించి గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ పెనుగంచిప్రోలు వైస్ ఎంపిపి గుంటుపల్లి శ్రీనివాసరావు 15వ డివిజన్ జనసేన అధ్యక్షులు గాదిరెడ్డి పూర్ణచంద్ర రావు(అమ్ములు) పాల్గొన్నారు.



## ఘనంగా బహుజన సమాజ్ పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం

**హిందూపురండిసెంబర్ 19సూర్య న్యూస్** స్థానిక ఆబాద్ పేట లోని పార్టీ కార్యాలయం నందు గురువారం బిఎస్పి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు ఉద్దేశించి బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త సభ్యత్వాన్ని తీసుకొని పార్టీ సిద్ధాంతాలకు, ఆశయాలుకు అనుకూలంగా పనిచేయాలని, ఈసారి ఎక్కువ సంఖ్యలో పార్టీ సభ్యత్వం నమోదు చేయించాలని కార్యకర్తలకు చూచించడమైనది. బహుజన్ సమాజ్ పార్టీ మహనీయులైన మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్, నారాయణ, పెరియార్ ఇ.వి. రామస్వామి నాయకర్, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరామ్ గార్ల ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడానికి ప్రతి ఒక్క బహుజనుడు కృషి చేయాలని మహానీయుల జీవిత చరిత్ర ఆధారంగా బిఎస్పీ ఆవిర్భావం జరిగిందని వారి ఆశయ సాధన కోసం మన మందరం అవిశ్రంత పోరాటం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు మౌలానా, సీనియర్ బిఎస్పీ నాయకులు అడ్వకేట్ సత్యనంద మూర్తి,నరసింహప్ప,బండారు లక్ష్మీ నారాయణ, వెంకటేశప్ప,బాబు, క్రిష్ణమూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని బిఎస్పీ సభ్యత్వం తీసుకొన్నారు.



## ఐక్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**హిందూపురం డిసెంబర్ 19సూర్య న్యూస్ :** భారత్ పార్లమెంట్లో రాజ్యాంగం పై చర్చ సందర్భంగా కేంద్ర హెూమ్ మంత్రి అమీషా వ్యక్యాలకు నిరసన వ్యక్తం చేసి స్థానిక అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహం కు గురువారం పాలాభిషేకం చేశారు. భారతదేశ రాజ్యాంగం పై ప్రమాణం చేసి హెూం మంత్రిగా పార్లమెంట్లో ఉంటూ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడటం యావత్ భారతదేశం తీవ్రంగా ఖండిస్తుంది బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగం పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అనేక రూపాల్లో దాడి చేస్తూనే ఉన్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం మార్చి మనుధర్మ రాజ్యాంగమని ఒక రాజ్యాంగాన్ని తీసుకుని రావాలని ఈ బిజెపి అమిత్ షా కుట్ర చేస్తున్నాడు మరి ఎన్డీఏ కూటమి లో ఉన్న దళితులు బహుజనులు బీసీలు మైనార్టీలు ఒకసారి అర్థం చేసుకోండి ప్రపంచ దేశాల్లోనే అతి గొప్ప ప్రజాస్వామ్య భారతదేశం అని అటువంటి ప్రజాస్వామ్యం రాజ్యాంగము ఏ దేశంలోనూ లేదని బాబాసాహెబ్ అంబేద్కర్ ని విదేశాలందరూ కొనియాడుతుంటే భారతదేశంలో భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రభుత్వాన్ని నడుపుతున్నటువంటి బిజెపి ఎన్డీఏ కూటమి హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడటం మంచిది కాదని వెంటనే అమిషా రాజీనామా చేసి అంబేద్కర్ కి క్షమాపణ చెప్తేనే గాని ఈ భారత దేశ ప్రజలు క్షమించరన బిజెపి పార్టీ వారు వెంటనే అమిత్ షాను రాజీనామా చేయించాలని లేకపోతే భారతదేశమంతా నిరసన కార్యక్రమాలు చేస్తారని వెంటనే క్షమాపణ చెప్పాలని అమిషా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్,ఏమ్ ఎస్ ఎఫ్ రవికుమార్, ఆర్ ఎస్ పి నాయకుడు శ్రీనివాసులు, ఏ పి ఆర్ ఎస్ నాయకుడు నౌషాద్,కాంగ్రెస్ నాయకులు కళీం,షాహిద్,హనుమంతు రాయుడు, జియా ,యూత్ కాంగ్రెస్ అంజి, జై భీం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుంతకల్లు నియోజవర్గం**

**జనసేన పార్టీ సమన్వయభాద్యుడు వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు డిసెంబర్ 19 సూర్య న్యూస్ :** అంగరంగ వైభవంగా జరిగిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గుంతకల్లు



నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయబాద్యుడు వాసగిరి మణికంఠ మరియు రాయదుర్గం ఇన్చార్జ్ కరేగౌడ మంజునాథ్ గౌడ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య జన్మదిన వేడుకల్లో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయదుర్గం రంజిత్, కసాపురం సుబ్బయ్య, అమర్,వంశీ, ధోని ముక్కల విజయ్, లారెన్స్, గిరిధర్ గుంతకల్లు మరియు రాయదుర్గం నియోజకవర్గం జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి సోషల్ మీడియా వారియర్స్ కు ప్రశంసా పత్రాల అందజేత

**జగ్గయ్యపేట డిసెంబర్19 సూర్య న్యూస్** టిడిపి యాప్ లో టాప్ పెర్ఫార్మర్ గా నిలిచిన వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన రెహమాన్, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన మాదల రామకృష్ణ, జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి చెందిన నార్నె రాజేష్, గుండబోయిన పాలెం గ్రామానికి చెందిన గోళ్ళ ఆంజనేయులుకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రశంస పత్రాలను, టిడిపి జెండాలను గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారికి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ప్రజలకు వారధిగా నిలిచి మన టిడిపి యాప్ ను వినియోగించి ప్రజలను సోషల్ మీడియా పోస్టులతో చైతన్యవంతులను చేసి టిడిపి ఎన్నికల్లో ప్రభుత్వాన్ని గెలిపించడంలో మీరు చూపిన చొరవ చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పైన జరుగుతున్న విష ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ నిజాలని ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం మరింత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నలజాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



### సుపరిపాలన వారోత్సవాల ప్రత్యక గ్రీవెన్స్ డే లను

# సద్వినియోగం చేసుకోండి

**హొళగుంద డిసెంబర్ 19సూర్య న్యూస్:** ప్రభుత్వం పంపించిన ఉత్తర్వులు మరియు జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఈనెల 19వ తేదీ నుండి 24 వ తేది వరకు ప్రత్యక గ్రివెన్స్ డే గా సుపరిపాలన వారోత్సవంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేధిక శిబిరమును మండల పరిషత్ కార్యాలయము నందు నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో విజయ లలిత తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఈ ప్రత్యేక గ్రీవెన్స్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

### ఇద్దరు అనాధ మహిళా మృతదేహాలకి

# అంతిమ వీడ్కోలు

**గుంతకల్లు డిసెంబర్ 19 సూర్య న్యూస్ :** ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో ఇద్దరు అనాధ మహిళా మృతదేహాలకు అంతిమ వీడ్కోలు పలికారు. స్థానిక గుంతకల్లు





పట్టణంలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటీ లో అనాధగా జీవిస్తున్న ఇద్దరు మహిళలు సుందరి 44 సంవత్సరాలు మరియు రామాంజినమ్మ 73 సంవత్సరాలు ఆరోగ్యం సరిగ్గా లేక మహిళలు చనిపోయారు. చారిటీస్ వారు వీరి ఇరువురికి ఎవరూ లేరు అని చెప్పడం జరిగినది. చివరికి ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్ కి సమాచారం ఇవ్వగా మేమున్నామంటూ బాధ్యత తీసుకొని వాళ్లకి హిందూ సాంప్రదాయ ప్రకారం అంతిమ సంస్కారములు నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ ఆచారి, ఆటో వేణు,చారిటీ సిస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో

# భాష్యం స్కూల్ విద్యార్థుల విజయం

#### అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆత్రేయపురం డిశంబర్ 19సూర్య న్యూస్** జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో భాష్యం స్కూల్ విద్యార్థులను విజయం సాధించడం గర్వకారమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో విజేతలుగా నిలిచిన భాష్యం స్కూల్ విద్యార్థులు కె శరత్ తేజ,వివేక్ వెంకట సాయిష్ వర్మ,జి విష్ణు శ్రీ తేజ లను వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇంటి వద్ద అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జే సూరిబాబు,గుబ్బల మూర్తి, కె సాయి కిరణ్, పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం ప్రత్యేక పూజలు



**గుంతకల్లు డిసెంబర్ 19 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు విశేష పూజ కార్యక్రమంలో భాగంగా తిరుప్పావడ సేవ ప్రత్యేక పూజలు అర్చకులు నందకిషోర్ స్వామి, చెన్నకేశవ స్వామి, రాకేష్ స్వామి చేతుల మీదుగా ఉభయదారులైన స్వామి వారి సేవకులు కళ్యాణి,నాగేంద్రప్రసాద్ వారి కుటుంబ సభ్యులు ఆలయ ధర్మకర్త శకుంతలమ్మ, పరశురాముడు భక్తులు పాల్గొనడం జరిగినది.అనంతరం పరశురాముడు మాట్లాడుతూ దేవస్థానంలో ప్రతిరోజు విశిష్ట పూజలు ప్రతి ఒక్కరూ మహా విష్ణు మహాలక్ష్మి దర్శిస్తే చాలా మంచిది ప్రజల్లో భక్తులు స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందాలని అన్నారు.

### క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు ప్రాంతాల్లో

# బట్టలు పంపిణీ చేసిన ఈఎంసీ ఫౌండేషన్

**దుత్తలూరు డిసెంబర్ 19సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎద్దనమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు దుత్తలూరు గ్రామములోని షకీనా ప్రార్థన మందిరం నందు



గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగానే వరికుంటపాడు మండలం, వింజమూరు మండలం, ఉదయగిరి మండలం, ప్రకాశం జిల్లా పామూరు కవనెంట్ చర్చి మరియు పరిసర ప్రాంతములలో పనిచేస్తున్న సంఘ కాపరులకు నూతన వస్త్రములను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జయరావు, పాస్టర్ చంద్రయ్య, బ్రదర్ రవి, పాస్టర్ ప్రసాద్, పాస్టర్ జోసెఫ్, పాస్టర్ దానమయ్య, పాస్టర్ సుకుమార్, పాస్టర్ ప్రసాద్, పాస్టర్ ఆనంద్ బాబు, సేవకుల సమక్షంలో ఆయా ప్రాంతాల్లో సెమీ క్రిస్మస్ ఏర్పాటు చేసి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సంఘ కాపరులకు ప్యాంటు, షర్టు కలిగిన జత బట్టలను పి ఎడ్వర్డ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లోని సేవకులు పాల్గొన్నారు.

# అంబిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి నందు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన సందర్భంగా అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నీ ఆర్గనైజర్ శింగనమల నియోజవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు బోయ నరేష్, బోయ సురేష్, నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ హాజరయ్యారు అదేవిధంగా ఈ వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు .. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ శిబిరం నందు ఉచితంగా 2డి ఎకో, ఈ.సి.జి., ఎన్. ఎస్.టి టెస్ట్, పాప్ స్మియర్ టెస్ట్. జి.ఆర్.బి.ఎస్., బి.పి. ను మరియు ప్రత్యేక వైద్య విభాగాల నిపుణులు నుంచి గుండె జబ్బులు ,గైనకాలజీ,కంటి చికిత్స,జనరల్ మెడిసిన్ ,చెవి, ముక్కు, గొంతు, ఆర్థోపెడిక్ ,జనరల్ సర్జరీ ,చిన్న పిల్లల విభాగం వైద్య



సేవలు నిర్వహించారని తెలిపారు. అనంతరం అంబికా టీం సభ్యులు కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎస్ నారాయణస్వామి, మండల కన్వీనర్ అశోక్, లక్ష్మీనారాయణ, శింగనమల నియోజవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు బోయ నరేష్ , ఓబులపతి , రవీంద్ర,



బోయ సురేష్, జనసేన మండల కన్వీనర్ ఎర్రి స్వామి , సాకే మునీంద్ర,సాకేముని, ఎర్రి స్వామి, సాయి , మన్నేరి కొండమ్మ , కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ పోటీలకు

# ఏఎంజి విద్యార్థులు ఎంపిక

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 19సూర్య న్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్ 19 బేస్ బాల్ పోటీలు సత్తెనపల్లి మండలం దూళిపాల లోని



లయోలా ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు జరిగినాయి.ఈ పోటీలకు ఏ ఎం జి ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు గుంజి చరణ్, తూపాటి నాగచైతన్య, మరియు బాలికల విభాగంలో బాపనపల్లి కళ్యాణి గుంటూరు జిల్లా జట్టు తరఫున పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ లో విశేష క్రీడా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో బాలికల టీము మరియు బాలుర టీం బంగారు పథకాలు గుంటూరుజిల్లా జట్టుకు రావడానికి కృషి చేశారు. వీరిలో గుంజి చరణ్, ధూపాటి నాగ చైతన్య జాతీయ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ అండర్ 19 క్యాటగిరిలో పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీలు మహారాష్ట్రలో నాందేడ్ లో జనవరి15వ తేదీ నుంచి 18 వరకు జరగనున్నాయి.జాతీయ పోటీలకు ఎంపికైన ఈ క్రీడాకారులను ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి హై స్కూల్ హెచ్ఎం కృపాదానం, ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిఅండర్ 19 నరసింహారావు,పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్, బేస్బాల్ అసోసియేషన్ కార్యదర్శి జయ రావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాం టీ కోచ్ సుబ్బారావు కవి మరియు ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

### పార్లమెంటు వేదికగా గా అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలను

# తీవ్రంగా ఖండించిన :సామాజికవేత్త కొచ్చేర్ల చందు

**చిలకలూరిపేట డిసెంబర్ 19సూర్య న్యూస్** పార్లమెంట్ వేదికగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన



వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేగింది.అమిత్ షా వ్యాఖ్యల పట్ల ప్రతిపక్షాలు నిరసన బాట పట్టాయి. అలాంటి వేళ అమిత్ షా వ్యాఖ్యలకు సామాజికవేత్త కొచ్చేర్ల చందు గురువారం మీడియా ప్రకటన ద్వార అమిత్ షా కు కౌంటర్ ఇచ్చారు.కొంత మందికి అంబేద్కర్ పేరు.. నచ్చదన్నారు.ఆయన పేరు అంటే వారికి అలర్జి అని పేర్కొన్నారు.భారత దేశ పౌరులందరికీ స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన సాటిలేని రాజకీయ మేధావి,ఆయన వారసత్వం అట్టడుగుఆశాజ్యోతి, సామాజికఅన్యాయానికి,వ్యతిరేక ప్రతిఘటనకు ప్రతీక. అంబేద్కర్ అని తెలిపారు. దశాబ్ద కాలం నుండి కేంద్ర హోం మంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి ప్రజా దేవాలయం సాక్షిగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాజకీయ నాయకుడని. ప్రపంచం మెచ్చిన రాజ్యాంగం రూప కల్పన చేసిన గొప్ప మానవతావాది అనిఆయనకు సాటి లేరన్నారు. అంబేద్కర్ రాజకీయ మేధావి అని ఈ సందర్భంగా చందు అభివర్ణించారు.స్వాతంత్ర దేశంలో స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్న ప్రజలంతా ఆయన్ని ఎంతో గౌరవిస్తారన్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్... అంటూ ఆయన నామాన్ని మన హృదయాలతోపాటు పెదవులపై ఆనందంతో జపిస్తూనే ఉంటామని మాల మహానాడునేత చందు వివరించారు .రాజకీయ లబ్ధి కోసం కుల అహంకారంతో ఇటువంటి మతోన్మాద వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని ఇటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం

#### ఎమ్మెల్యే సత్యానందరావు

#### -మూలస్థానంలో ఓ ఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**ఆలమూరు డిశంబర్ 19సూర్య న్యూస్ :** నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు






సత్యానందరావు అన్నారు.ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో 37.10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఓ ఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ (వాటర్ ట్యాంక్) కు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ హామీలలో భాగమైన ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.మూలస్థానం గ్రామంలోనే కాదని మొత్తం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సత్యానందరావు తెలిపారు. స్థానిక సమస్యలపై మహిళలను ఆరా తీసిన ఎమ్మెల్యే,అక్కడకు చేరుకున్న మహిళలతో ఎమ్మెల్యే మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు.విద్యుత్ తీగలు.డ్రైనేజీ వంటి సమస్యలను దృష్టికి తీసుకురావడంతో అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సత్యానందరావు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మెర్ల గోపాలస్వామి, ఈదాల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, గానుగుల చిన్న,సూరపారెడ్డి సత్య,ఆకుల సత్యనారాయణ, దొంగ భాస్కరరావు, బోడపాటి మారుతీ, సలాది జయప్రకాశ్, లంక వరప్రసాద్, భావిశెట్టి తాతాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించడమే

# ప్రభుత్వ లక్ష్యం

**దుత్తలూరు డిసెంబర్ 19 సూర్య న్యూస్** ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పడుతున్న భూ వివాదాస్పదమైన సమస్యలు మరియు తదితర అంశాలపై ప్రభుత్వం కీలకమైన పాత్ర



వహిస్తూ భూ రీ సర్వే సదస్సు అనే కార్యక్రమాలు ద్వారా ప్రతి మండలంలో చేపడుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులు నేపథ్యంలో రైతులు వారి భూములకు సంబంధించిన అనేక విధములైన భిన్నాలు మార్పులు, పేర్ల మార్చుకొనుటకు, నోషనల్ ఖాతాలు, భూమి కొలతలకు సంబంధించి తదితర విషయాలపై భూ సమస్యలు పరిష్కరించుకొనుటకు ఇదొక మంచి పరిష్కార వేదికగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ -11లోని లక్ష్మీపురం లో భూ రీ సర్వే సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డిఈఓ బాలాజీ రావు పాల్గొని, రైతుల పొలాలు మరియు అందులోని లోటు పాట్లు గురించి అవి ఎలా పరిష్కరించుకోవాలి అనే దిశగా ప్రజలకు ఆయన సందేశాన్ని అందించారు. అదేవిధంగా స్థానిక తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం ఈరోజు జరిగినటువంటి కార్యక్రమంలో రైతుల నుంచి 18అర్జీలు రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత గడువులోగా ప్రతి అర్జీని పరిశీలించి తగు రీతిలో న్యాయం చేకూరేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యనమల సుబ్బమ్మ, టిడిపి నాయకులు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు శుక్రవారం కంకిపాడు, పెనమలూరు మండలాల్లో పర్యటించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ ఇతర అధికారులతో కలిసి పెనమలూరు మండలంలోని గంగూరులో హెలిపాడ్, రైతు సేవ కేంద్రం, శ్రీ వెంకటాద్రి రైస్ మిల్ వద్ద ఏర్పాట్లు, అదేవిధంగా కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలోని అంగనవాడి కేంద్రం వద్ద జరుగుతున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన వివరాలను ఆయన వివరిస్తూ ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసము నుంచి హెలికాప్టర్లో బయలుదేరి ఉదయం 10:55 గంటలకు పెనమలూరు మండలంలోని గంగూరు చేరుకుంటారని, అక్కడనుండి రోడ్డు మార్గాన గంగూరు రైతు





సేవ కేంద్రం, అదేవిధంగా శ్రీ వెంకటాద్రి రైస్ మిల్ కు చేరుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించడంతోపాటు రైతులతో ముఖాముఖి మాట్లాడతారన్నారు. అనంతరం మధ్యాహ్నం 1:40 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలోని అంగనవాడి కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# వైసీపీ లో లుకలుకలు..!

**జగనన్న బర్తడే ఫ్లెక్సీలో వైసీపీ దళిత , జడ్పీటీసీ కు దక్కని చోటూ..!**

**సోమందేపల్లి డిసెంబర్ 19 సూర్య న్యూస్** సోమందేపల్లి మండల వైసీపీ లో లు కలుకలు స్పష్టంగా కనిపించాయి. పార్టీ అధినేత జగనన్న జన్మదిన వేడూకల కోసం ఏర్పాటు




చేసినారు. అయితే బ్యానర్ లో దళిత వర్గానికి చెన్దిన కన్వీనర్ గజేంద్ర , జడ్పీటీసీ డీసీ అశోక్ ల ఫొటోలు వేయక పోవడం పై తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. అతి చిర కాలం లోనే మళ్లీ గ్రూప్ తగాదాలు బయట పడ్డాయి. దింతో మాజీ మంత్రి పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఉష శ్రీ చరణ్ కు అది లోనే తల నొప్పిగా మారింది. కొంతమంది నాయకుల అత్యుత్సాహంపై విమర్శలు వస్తున్నాయి. ఇలాగే ఉంటే పార్టీ పరిస్థితి దయానియంగా మారుతుందని ప్రజలు చర్చించు కుంటున్నారు.

### ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు

# జింకాకు ఆహ్వానం



**ప్రొద్దుటూరు డిసెంబర్ 19సూర్య న్యూస్** ఈనెల 28, 29 తేదీలలో విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు కడప జిల్లా రచయితల సంఘంప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం కు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణచంద్ర నుంచి ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో 29వ తేదీ ఆదివారం చెరుకూరి రామోజీరావు సభా వేదికపై సాహితీ సంస్థల ప్రతినిధుల సదస్సులో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన జరిగే సభలో వక్తగా పాల్గొనవలసిందిగా వారు కోరినట్లు ఆయన తెలిపారు .దాదాపు 2000మంది ప్రతినిధులు పాల్గొనే ఈ సభలో జిల్లా రచయితల సంఘం పక్షాన ఆయన పాల్గొంటున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన ఐదు మహాసభలలో సైతం జింకా సుబ్రహ్మణ్యం వివిధ సదస్సులో పాల్గొని సన్మానం పొందారు.

# విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి

**దుత్తలూరు డిసెంబర్ 19 సూర్య న్యూస్** మండలం పరిధిలోని కమ్మవారిపాలెం హెరిటేజ్ పాల డైరీ సమీపంలో విద్యుత్ షాక్ తగిలి గేద మృతి చెందిన సంఘటన గురువారం




చోటు చేసుకుంది. వివరాల మేరకు దుత్తలూరు పంచాయతీలోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నూతేటి ఓబయ్య చెందిన గేదే రోజులాగే మేతకు వెళ్ళినదని తెలిపారు. ఆ సమయంలో వర్షాలకు తెగిపడిన విద్యుత్ వైర్లు తగలడంతో గేదె చనిపోయిందని యజమాని ఓబయ్య తెలిపారు. దీనివలన ఆయనకు సుమారు అరవై వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోని పొలాలలో వర్షాల కారణంగా తెగి పడిఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**కలెక్టర్ రాజ కుమారి**

**ప్యాపిలి డిసెంబర్ 19 సూర్య న్యూస్ :** అపరిస్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ




కుమారి అన్నారు. మండల పరిధిలోని బూరుగుల గ్రామ సచివాలయం లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి, రాష్ట్ర గొర్రెల,మేకల సంఘం ఫెడరేషన్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకమైన పాలన అందించాలనే సదుద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మీ భూమి- మీ హక్కు పేరుతో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. రెవిన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతులను బెంబేలెత్తించిందని , రైతులకు రుణాలు ఇచ్చి డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలో అందించిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ నరసింహులు,ప్యాపిలి ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ భారతి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు నల్లమెట్ల బిక్షం మృతి



**వేములపల్లి డిసెంబరు 19సూర్య న్యూస్** టిడిపి సీనియర్ నాయకులు నల్లమెట్ల బిక్షం(57) గురువారం అనారోగ్యతో మృతి చెందారు. మిర్యాలగూడ మండలం దొండ వారి గూడెం గ్రామానికి చెందిన బిక్షం గతంలో సిపిఐ పార్టీలో మిర్యాలగూడ మండల కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేపట్టారు. అనంతరం మిర్యాలగూడ టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

### మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన

# మండల వైయస్సార్ సిపి నాయకులు







**చిలమత్తూర్ (రూరల్), డిసెంబర్ 19 సూర్య న్యూస్** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా చిలమత్తూర్ మండల వైఎస్ఆర్సిపి నాయకులు కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకుడు కె రామకృష్ణారెడ్డి ,ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, యువ నాయకుడు బాలచంద్రరెడ్డి, నాగేనాయక్ కులశేఖర్ టేక్ లో రామచంద్రారెడ్డి ప్రభాకర్ రెడ్డి విష్ణు షాకీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రాజనగరం లో ఈ నెల 21, 22 వ తేదీలలో

# మెగా మెడికల్ క్యాంప్

**ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు వైద్య సేవలు**

**ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి**

**సిరివెళ్ల డిసెంబర్ 19సూర్య న్యూస్** మండల పరిధిలోని గుంపుర మాన్ దిన్నె మజరా రాజన గరం గ్రామంలో డిసెంబర్ 21, 22వ తేదీ మెగా మెడికల్ క్యాంపు నిర్వహి



స్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త మాల పాటి పుల్లయ్య చౌదరి పేర్కొ న్నారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ మరియు మేడికవర్ కర్నూలు వారి సహకారంతో నిర్వహించే ఈ మెడికల్ క్యాంపునుఅమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించే మెడికల్ క్యాంపు అమెరికన్ తానా ప్రెసిడెంట్ శృంగవరపు నిరంజన్ మరి యు ఆళ్లగడ్డ శాసనసభ్యు రాలు భూమా అఖిలప్రియ ప్రారంభిస్తారనిపేర్కొన్నారు . శిరివెళ్ల మండలం రాజానగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించే మెగా మెడికల్ క్యాంపును గ్రామ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కొని వైద్య సేవలు పొందవచ్చు ని పుల్లయ్య చౌదరి పిలుపునిచ్చారు.

## మంత్రిని కలిసిన గాలిపోతుల సుదర్శన్



**ప్రొద్దుటూరు డిసెంబర్ 19 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో గురువారం ఆహార, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన ప్రొద్దుటూరు నియోజవర్గం దళిత సైన్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి పోతుల సుదర్శన్ మొదటిసారిగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

### భూ సమస్యలు పరిష్కరించడానికి


# రెవెన్యూ సదస్సులు

**జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్**

**గ్రామీణ రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన**

**చిన్న గొట్టిగల్లు తాసిల్దార్ జనార్దన్ రాజు**

**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 19 సూర్య న్యూస్** భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన బుధవారం రెవెన్యూసదస్సుల పరిష్కరించడానికి భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకో వడానికి అనువైన వేదిక రెవెన్యూ రెవెన్యూ సదస్సులు అని తెలిపారు. అంతేకాకుండా చిన్నగొట్టిగల్లు గ్రామ దాకా సర్వే నంబర్లు 1643 ఏ 2 68 , సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. ప్రభుత్వ భూములు ప్రభుత్వ త్రాగునీరు హ్యాండ్ బోర్ కలదు. పై సర్వే నెంబరు ప్రభుత్వ పక్కన ఉన్న రైతులు ప్రభుత్వ భూమిలో బోరు వేయడముతో ప్రభుత్వ బోరులో నీరు ఆగిపోవడం జరిగింది. అంతేకాకుండా కొంతమంది రైతులు పై సర్వే నెంబరు భూమిలో సంక్రాంతి పర్వదినము పశువుల పండగ రోజున కాటమరాజు భూములు కూడా కొంతమంది రైతులు ఆక్రమించుకున్నారని కొంతమంది రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి విచారించి ప్రజలకు న్యాయం చేయాలని స్థానిక తాసిల్దార్ కు ఆదేశించారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన రైతులకు కొన్ని సమస్యలను అక్కడక్కడ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ వీఆర్వో మస్తాన్ సర్వేర్ రామ్ తుల్లా రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి

# ప్రత్యేక శిబిరం ఏర్పాటు

**ఎంపీడీవో అల్లా బకాష్**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 19 సూర్య న్యూస్** గ్రామాలలో పరిష్కారం కానీ ప్రజా సమస్యలను మండల స్థాయి లో సత్వరంగా పరిష్కారానికి మండల కార్యాలయంలో ప్రత్యేక




శిభిరం ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో అల్లా బకాష్ తెలిపారు. అదేవిధంగా గ్రామాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి అధికారి కూడా తమ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేలా ఉండాలని ఎంపీడీవో అల్లా బకాష్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం ఈఓఅర్డి బాలన్న ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటి నుంచి 24 వరకు సుపరిపాలన వారోత్సవము లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన అనే కాన్సెప్ట్ తో ప్రజలతో మమేకమై ఏ సమస్యలు ఉన్న తెలుసుకొని ప్రజా పరిష్కార వేదిక ద్వారా పరిష్కరించుటకు కృషి చేస్తుందన్నారు. ఇందులో ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. సురేంద్రనాథ్, జయరాం నాయక్, సుధీర్, నరసింహులు, ప్రమీల, అస్పిరేషనల్ అధికారి నరసింహులు పాల్గొన్నారు.

### రైతులకు పొలాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చేయడం కోసం

# రెవెన్యూ సదస్సులు

**సర్పంచ్ గోవిందరాజులు, ప్రత్యేక అధికారి విజయ్ కుమార్**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 19 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పొలాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులు ఉపయోగపడుతుందని సర్పంచ్ దాసరి గోవిందరాజులు, మండల ప్రత్యేక




అధికారి విజయ్ కుమార్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి సచివాలయ కార్యాలయంలో రెవెన్యూ కార్యదర్శి గోవిందప్ప ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సమస్యలు ఉన్న రైతులందరూ కూడా వివరాలతో కూడిన తమ దరఖాస్తుల ను అధికారులకు అందజేశారు. చుక్కల భూముల సమస్య, సర్వే నెంబర్లు వేరువేరుగా ఉండడం ఈ సమస్యలన్నిటిని కూడా అధికారుల ఆదేశాల మేరకు 15 రోజుల లోపల పరిష్కారం చూపుతామని రైతులకు వివరించారు. టిడిపి నాయకులు కొండ గోవిందు, పోతరాముడు, జనార్ధన స్వామి, బోగేష్ సర్వేర్ నారాయణ పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, వీఆర్వోలు మల్లికార్జున, పెద్దన్న, వన్నూరు, హనుమ నాయక్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబిక లక్ష్మీ నారాయణ జన్మదిన వేడుకలు

**చిలమత్తూరు (రూరల్) డిసెంబర్ 19 సూర్య న్యూస్** టిడిపి నాయకుడు నాగేంద్ర ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఎలిమెంటరీ



స్కూల్ నందు విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు అందజేసి తర్వాత కాపు చన్నంపల్లి గ్రామం పాఠశాల నందు విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్ను పెన్సిల్ తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పాలు బ్రెడ్ బిస్కెట్ స్వీట్లు పంపిణీ చేశారు.బస్టాండ్ ఆవరణం నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు భాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎంతో ఘనంగా ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పార్టీ కార్యకర్తలు అభిమానులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగేంద్ర, పాత చామలపల్లి నారాయణస్వామి, ముద్దుకృష్ణ చంద్ర, శ్రీనివాసులు, చరణ్, ఆదినారాయణప్పా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో డ్రైనేజీ పరిశీలన:ఎంపీడీవో

**హలహర్వి డిసెంబర్ 19సూర్య న్యూస్** మండలం లో కామినహల్ గ్రామస్తులు పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ ను మురుగు నీటి డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కామినహల్ రెవెన్యూ సదస్సులో కోరారు.వెంటనే ఆర్డీవో బైకులో హుటా హుటా ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎంపీడీవో వరలక్ష్మి ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అక్కడకీ ఎంపీడీవో వరలక్ష్మి గురువారం కామినహల్ గ్రామానికి చేరుకోని ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ మురుగు నీరు పరిశీలించి తిరిగి ప్రయాణంలో కామినహల్ గ్రామానికి చెందిన బోయ సిందవాళం ప్రతాప్ మద్యం మత్తులో ఎంపీడీవో వరలక్ష్మి పై



దుర్భాషలాడి కారు ఇండికేటర్ పగలగొట్టి దాడికి ప్రయత్నిం చారని ఎంపీడీవో వరలక్ష్మి మిడియ తెలిపారు.కావున సింధువలం ప్రతాప్ పై కఠినమైన చర్యలు తీసుకోని ఇలాంటి పనులు ఇంకా పునరావతం కాకుండా చూడా లని ఎస్ఐ చంద్రకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమ ంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రబాబు,రోషన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 20 డిసెంబర్, 2024

### భూముల మార్కెట్ విలువల ప్రక్రియను
# వేగవంతం చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిషనర్ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ ద్వారా జారీ చేసిన మార్కెటింగ్




విలువ పథకం మరియు మార్గదర్శకాల నియమావళి 1998 లోని రూల్ 4 (2) ప్రకారం భూముల మార్కెట్ విలువలను జాగ్రత్తగా పరిశీలించి ఈనెల 27 నాటికి ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో మార్కెట్ విలువల సవరణ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఉమ్మడి జిల్లాల అధికారి విజయలక్ష్మి, జిల్లా రిజిస్ట్రారర్ కృష్ణకుమారి, గ్రామ వార్డు సచివాలయ నో డల్ అధికారి సుధాకర్ రెడ్డి, మరియు సబ్ రిజిస్టర్లు సంబంధిత మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఇటీవల కాలంలో వెలువడిన ఉత్తర్వుల మేరకు భూములు స్థలాల మార్కెట్ విలువలు పెంపుదల చేయాలని నిర్ణయించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అందువల్ల పెంచిన మార్కెట్ విలువలను ప్రజలకు తెలిసే విధంగా రిజిస్ట్రేషన్ శాఖ వారి వెబ్సైట్ సమాచారం కోసం https://registration .ap.gov.in/igrs లో మరియు ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులలో ఏర్పాటు చేయడం జరిగిందని సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయం ఫోన్ నెంబర్లను కూడా నోటీస్ బోర్డ్ నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన భూముల విలువలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 24-12-2024 వరకు ప్రజలు తెలియజేసుకొవచ్చునని, అలాగే వచ్చిన అభ్యంతరాలు అంశాలపై డిసెంబర్ 27న విలువల స్వర్ణ కమిటీలో చర్చించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆమోదం పొంది పెంచబడిన భూములకు సంబంధించి 1-1- 2025 నుండి అమలులోకి రావడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ వాల్యూ సవరించిన సమాచారాన్ని (CARD) ద్వారా డిపార్ట్మెంటల్ వెబ్సైట్లో ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

### పెన్నా సిమెంట్స్ ప్రమాద ఘటనపై తీసుకున్న
# చర్యల వివరాలు

**అనంతపురం :** యాడికి మండలంలోని పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో (అదాని గ్రూప్ సిమెంట్ పరిశ్రమ) నిన్న అనగా 18వ తారీకు రాత్రి సుమారు 7 గంటల 30 నిమిషాలకు జరిగిన ప్రమాదంలో ఒకరు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు. గాయపడిన కార్మికులను చికిత్స కోసం అనంతపురం లోని కిమ్స్ సవేరా హాస్పిటల్ కు తరలించడమైనది. అక్కడ డాక్టర్లు వెంటనే అత్యవసర చికిత్స అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మరియు జిల్లా ఎస్పీ, ఇతర రెవెన్యూ సిబ్బంది, అధికారులు హాస్పిటల్ ను సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం వెంటనే బెంగళూరులోని ఒక ప్రముఖ ఆసుపత్రికి తరలించమని ఆదేశించడం జరిగింది. అందుకు ఒక ప్రత్యేకమైన అంబులెన్స్ ను ఏర్పాటు చేసి, తోడుగా రెవెన్యూ టీంను, మెడికల్ టీంను కూడా పంపించి మెరుగైన వైద్యం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల మేరకు డిస్ట్రిక్ట్ సేఫ్టీ కమిటీ సభ్యులు అనగా - డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, పొల్యూషన్ బోర్డు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ - అంతా కలిసి ప్రమాదంకు కారణమైన కర్మాగారమును తనిఖీ చేసి, సంఘటన పూర్వపరాలను, కారణాలను తెలుసుకొని, సమగ్ర నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ వారికి అందజేయనున్నారు. నివేదిక వచ్చిన వెంటనే సంఘటనకు బాధ్యులైన వారి మీద చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనడం జరుగుతుంది. ప్రభుత్వం తరపున నష్టపరిహారం కూడా ప్రకటించడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు.

### హెూం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే
# క్షమాపణ చెప్పాలి



**కర్నూలు:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ ఎప్పటికీ కూడా ఈ దేశంలో ప్రత్యామయ శక్తిగా నిలుస్తాడని అన్నారు. దేశంలో మూడు వేల సంవత్సరాల నుండి ఏదో ఒక రూపంలో మనువాద, బ్రాహ్మణ భావజాలమే రాజ్యమేలుతుందని భారత దేశంలో హెూం శాఖ మంత్రి పార్లమెంటు సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అనుచిత వాక్యాలుచేసి అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని అతను తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున కలిసొచ్చేటువంటి శక్తులన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున పోరాడుతామని వారు హెచ్చరించారు.

# అంబికా జన్మదిన వేడుకలు

**బుక్కరాయసముద్రం :**

అనంతపురంఎంపీ అంబికలక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుకలు టిడిపి కార్యకర్తలు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బుక్కరాయసముద్రం పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ దేవాలయం నందు అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోటీడీపి నాయకులు అశోక్ కుమార్, లక్ష్మనారాయణ, కేశన్న, రవీంద్ర, జనసేనా నాయకులు ఈశ్వర్, ఎర్రిశ్వామి తదితరుల పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన
# ఆలూరు సాంబశివారెడ్డి

**బుక్కరాయ సముద్రం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సింగనమల నియోజకవర్గం వైకాపా నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి కర్నూలులో జరిగిన ఓ వివాహ వేడుకల్లో కలిశారు .నియోజకవర్గ సమస్యలను వివరించారు. వైకాపా పార్టీ కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు తలెత్తిన వారికి అండగా ఉంటామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

**హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్...హాస్టళ్లలో ఖాళీగా ఉన్నపోస్టుల భర్తీకి చర్యలు**

**వసతి గృహాలను తరుచూ తనిఖీ చేయండి...డీబీసీడబ్ల్యూవోలకు మంత్రి ఆదేశం**

**టెన్త్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రావాల్సిందే...రాత్రిళ్లు హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్**

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం ...రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జవళి శాఖ మంత్రి సవిత**

**పెనుకొండ డిసెంబర్ 19 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చడానికి ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్ల ఖాళీగా ఉన్నపోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై హెల్త్ డైరీ నిర్వహించాలని ఆదేశించారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై అనే అంశంపై డీబీసీడబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలతో మంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల హాస్టళ్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, డీబీసీడబ్ల్యూవోలు తరుచూ హాస్టళ్లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు హాస్టళ్ల పరిశీలనతో హెచ్ డబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. దీనివల్ల అటు హాస్టళ్ల నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. డీబీసీడబ్ల్యూవోల తనిఖీలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ యాప్ లో డీబీసీడబ్ల్యూవోలు చేసిన తనిఖీల వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. తాను కూడా గడిచిన 6 నెలల కాలంలో 70 హాస్టళ్ల వరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. హాస్టళ్ల తరుచూ ఉన్నతాధికారులు సందర్శించడం వల్ల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తుంటారని వెల్లడించారు.హాస్టల్ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఇందుకోసం పంచాయతీ, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. అవసరమైతే మున్సిపల్, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సేవల అందించేలా కలెక్టర్ల నుంచి ఉత్తర్వులు జారీచేయిస్తామన్నారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లు పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి స్పష్టంచేశారు.

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో మరుగుదొడ్ల నిర్మాణం...** స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.



ఇందుకోసం ఆయా హాస్టళ్లలో స్థలంతో పాటు నీటి సదుపాయం కలిగి ఉండాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఆయా హెచ్ డబ్ల్యూవోలు జిల్లా ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాలన్నారు. హాస్టళ్లలో ప్రస్తుతమున్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రం లేకుండా విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని మంత్రి హెచ్చరించారు. వంట గదులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, తడి లేకుండా చూసుకోవాలని తెలిపారు. శీతాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ఆహారంతో పాటు గోరువెచ్చటి తాగునీరు మాత్రమే అందించాలని మంత్రి ఆదేశించారు.

**హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్..** విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి నెలా రెండు పర్యాయాలు స్థానిక పీహెచ్సీ సిబ్బంది చేత విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా సెలవులకు ఇంటికెళ్లి తిరిగి వచ్చే విద్యార్థుల ఆరోగ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రాత్రి సమయాల్లో పోలీసులతో హాస్టళ్ల చుట్టు పక్కల పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు పోలీసు భద్రతలో ఉన్నామన్న భావన కలుగుతుందన్నారు. అదే సమయంలో హాస్టళ్ల చుట్టూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చునన్నారు.

**వంద శాతం ఫలితాలు సాధించాల్సిందే..** విద్యా ప్రగతి ఆధారంగా టెన్త్ విద్యార్థులను ఏ, బీ, సీ గ్రేడ్ లు గా విభజించినట్లు పలువురు హెచ్ డబ్ల్యూవోలు మంత్రి సవితకి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మరో మూడు నెలల్లో జరిగే టెన్త్ పరీక్షల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై దృష్టి సారించి, ఏయే సబ్జెక్టుల్లో వెనుకబడిన ఉన్నారో గుర్తించి వారికి స్టడీ మెటీరియల్ ఇవ్వడంతో పాటు ట్యూటర్లతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు.

**దాతల సాయం తీసుకోండి..** బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, అదే సమయంలో ఎంపీ ల్యాడ్స్, సీఎస్ఆర్ నిధులతో పాటు దాతల సాయం కూడా తీసుకోవాలని మంత్రి సవిత సూచించారు. తమ జిల్లాల పరిధిలో ఉన్న హాస్టళ్ల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం ఎంపీలను కలిసి వినతిపత్రాలు అందించాలని డీబీడబ్ల్యూఎస్ వోలను సూచించారు. ఇప్పటికే పలువురు ఎంపీలను తాను లేఖలు రాసినట్లు తెలిపారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం కలెక్టర్లను కలిసి జిల్లాలో ఉన్న పరిశ్రమల నుంచి నిధులు సేకరించాలన్నారు. వాటితో పాటు స్థానికంగా ఉన్న దాతలను కూడా సంప్రదించి, విరాళాలు సేకరించాలన్నారు. వారిచ్చే నిధులతో కొనుగోలు చేసిన హీటర్స్, వాటర్ ప్లాంట్లపై వారి పేర్లు రాయాలని సూచించారు.

**డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు..** డ్రగ్స్ వల్లే కలిగే అనర్థాలపై హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సవిత తెలిపారు. సీఐ, ఎస్ఐ వంటి అధికారులను పిలిచి డ్రగ్స్ వినియోగిస్తే చట్టపరంగా తీసుకునే చర్యలు, ఆరోగ్య సమస్యలపై వైద్యులతో వివరించాలని మంత్రి వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ అదనపు సహాయ సంచాలకులు చంద్రశేఖర్ రాజు, జేడీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి జీఎస్ఎల్ మెడికల్ కళాశాల ఆసుపత్రి సమీపంలో
## యాసిడ్ ట్యాంకర్ లారీ లీక్ యాసిడ్ ట్యాంక్ నుండి
# రహదారిపై పొగలు

**తూర్పుగోదావరి /రాజానగరం డిసెంబర్ 19 సూర్య న్యూస్:** జాతీయ రహదారి జీఎస్ఎల్ మెడికల్ కళాశాల జనరల్ ఆసుపత్రి సమీపంలో ట్యాంకర్ లారీ యాసిడ్ లీకైంది.



విశాఖపట్నం నుండి దేవరపల్లి వెళుతున్న యాసిడ్ (హెచ్సీఎల్) లోడ్ తో లారీ వెళు తుండగా జాతీయ రహదారి మెడికల్ కళాశాల సమీపంలో రెండు చోట్ల లీకైంది. దీంతో యాసిడ్ ట్యాంక్ నుండి రహదారిపై పొగలు విరజిమ్మితూ కారిపోయింది. దీనివలన రహదారిపై ప్రయాణిస్తున్న వారికి కొద్దిగా కళ్ళు మంటలు దురదలు వచ్చాయి. హుటాహుటిన రాజమహేంద్రవరం, కోరుకొండ నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపు చేయడానికి ట్యాకంర్ నుండి లీక్ అవుతున్న రెండు ప్రదేశాలలో యాసిడ్ సాంద్రతను తగ్గించడానికి నీళ్ళతో మిశ్రమం చేస్తూ సమీపంలో రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీ లోకి పంపారు. రహదారిపై అలాగే వదిలేస్తే గాలిలో వ్యాపించి ప్రయాణీకులకు ఎక్కువగా కళ్లు మంటలు రావడం, శరీరం దురదలు రావడం జరుగుతందని రాజమహేంద్రవరం అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రమాదంలో ట్యాంకర్ లో ఉన్న సుమారు 35 టన్నుల యాసిడ్ ను సమీపంలో రహదారిపై కారిపోయిందన్నారు.

### పాత్రికేయుల సమస్యలు పరిష్కరించేందుకు
# సమిష్టిగా కృషి చేయాలి


**మంత్రాలయం డిసెంబర్ 19 సూర్య న్యూస్** నియోజకవర్గం లో ఉన్న పాత్రికేయుల సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టి గా కృషి చేయాలని ఏపియుడబ్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా, తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్ లు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో అబోడే హెూటల్ లో ఏపియుడబ్యూజే నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా, మంత్రాలయం





నియోజకవర్గ అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి ఉశేని, కోశాధికారి సాబువలి, ఆర్గనైసింగ్ కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో జర్నలిస్ట్ ల సమస్యల పైన మాట్లాడడం జరిగింది.. అనంతరం తాలూకా అధ్యక్షులు జయరాజు మాట్లాడుతూ త్వరలోనే ప్రెస్ క్లబ్ లేని చోట ప్రెస్ క్లబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, జర్నలిస్ట్ లకుఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఏర్పాటుకు కృషి చేస్తామని, ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్యూజే తాలూకా ఉపాధ్యక్షులు పుల్లయ్య, రాఘవేంద్ర గౌడ్, గోవిందు, మండల గౌరవాధ్యక్షులు రానోజీ రావు, కౌతాళం మండల ఉపాధ్యక్షులు అంజి, మంత్రాలయం మండల ప్రధాన కార్యదర్శి వెంకట్, వీరేష్,రామస్వామి, మహబూబ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

### పి ఆర్ బాహుబలి ఎగ్జిబిషన్ను ప్రారంభించిన....
# టిడిపి యువ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్


**నంద్యాల డిసెంబర్ 19 సూర్య న్యూస్** నంద్యాల పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన పి ఆర్



ఎగ్జిబిషన్ను లాంఛనంగా ప్రారంభించడం అదృష్టమని టిడిపి యువ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ అన్నారు.ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నడు లేని విధంగా ఎస్పీజీ గ్రౌండ్ లో పి ఆర్ ఎగ్జిబిషన్ను మన నంద్యాల పట్టణంలో సందర్శకుల కోసం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు,ఆటలు, ఆహ్లాదానికి అందరూ దూరం అవుతున్న వేళ నగరంలో కొత్త ప్రపంచం



ఆవిష్కృతమైందన్నారు. పి ఆర్ బాహుబలి ఎగ్జిబిషన్ను లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరిని ఈ ఎగ్జిబిషన్ అలరిస్తుందని చెప్పారు, తదనంతరం నిర్వాహకులు %ూ=% ప్రభాకర్ మాట్లాడుతూ.... %ూ=% ఎగ్జిబిషన్ లో కనీవినీ ఎరుగని (బాహుబలి సెట్) బ్రహ్మాండమైన రీతిలో పట్టణ ప్రజలను అందరికీ ఆహ్వానంపలుకుతుందన్నారు,అతే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్,



చిన్న పిల్లల ఆటవస్తువులు %ూ=% ఎగ్జిబిషన్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు , నంద్యాల పట్టణ వాసులు తప్పక మా (%ూ=% బాహుబలి ఎగ్జిబిషన్లో) సందర్శించాలని కోరారు.